## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:29 | శుక్రవారం ఆగస్ట్ 22 2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# ఏపీ కేబినెట్ భేటీ.. పలు కీలక నిర్ణయాలు


రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన అమరావతి సచివాలయంలో కేబినెట్ భేటీ జరిగింది. ఈ భేటీలో 20 అజెండా అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ మేరకు మంత్రులు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా ఏపీ సర్క్యులర్ ఎకానమీ, వేస్ట్ రీసైక్లింగ్ పాలసీ 2025-30కి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇది పర్యావరణ పరిరక్షణ, వనరుల సమర్థవంతమైన వినియోగంపై ప్రభుత్వం దృష్టి పెడుతున్నట్లు స్పష్టం చేస్తుంది. అంతేకాకుండా, అధికారిక భాషా కమిషన్ పేరును మండలి వెంకటకృష్ణారావు అధికారిక భాషా కమిషన్‌గా మార్చడానికి కూడా ఆమోదం లభించింది.

**నిర్మాణ, అభివృద్ధి ప్రాజెక్టులకు ఆమోదం**

రాష్ట్ర అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని, వ్యవసాయ భూములను వ్యవసాయేతర భూములుగా మార్చేందుకు ఉద్దేశించిన నాలా చట్ట సవరణలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇది నగరాలు, పట్టణాల విస్తరణకు, పారిశ్రామిక అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుంది. 51వ సీఆర్డీఏ సమావేశంలో ప్రవేశపెట్టిన ప్రతిపాదనలకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అమరావతిలోని 29 గ్రామాల్లో రూ. 904 కోట్లతో మౌలిక వసతుల కల్పనకు పచ్చజెండా ఊపారు. అంతేకాకుండా, సీఆర్డీఏ పరిధిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం చేసిన సిఫార్సులను కూడా ఆమోదించారు.

**ఉద్యోగ నియామకాలు, ఇతర నిర్ణయాలు**

ప్రభుత్వ సేవలను మెరుగుపరచడంలో భాగంగా, గ్రామ, వార్డు సచివాలయాల్లో 2,778 పోస్టుల భర్తీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పోస్టులను డిప్యుటేషన్ మరియు ఔట్ సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయనున్నారు.



# ఉప రాష్ట్రపతి పదవికి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నామినేషన్ దాఖలు



2లో..

- తెలంగాణ రైతులకు ఎరువులు సరఫరా చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.
- రాష్ట్రం నుంచి ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ, ఎరువుల సమస్యను పట్టించుకోవడం లేదని విమర్శించారు.
- కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్రమంత్రి బండి సంజయ్, రైతులు చేస్తున్న ధర్నాలకు జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు.
- కేంద్రం నుంచి రావాల్సిన ఎరువుల్లో కేవలం 60% మాత్రమే వచ్చాయని, అందుకే రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

## పర్యాటక శాఖతో కలిసి జంపన్నవాగు అభివృద్ధి: మంత్రి సీతక్క

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మేడారం జాతరకు వసతులు కల్పిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. పర్యాటకశాఖతో కలిసి జంపన్న వాగును అభివృద్ధి చేస్తామన్నారు. స్మృతి వనాన్ని 29 ఎకరాల్లో ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.



మిగతాది 2లో

## నాగార్జునసాగర్ జలాశయానికి భారీగా వరద ప్రవాహం.. 26 గేట్లు ఎత్తి నీటి విడుదల




నాగార్జునసాగర్ జలాశయానికి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. దీంతో 26 గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 3,92,997 క్యూసెక్కులు కాగా.. ఔట్‌ఫ్లో 4,73,053 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 583 అడుగులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటినిల్వ 312.04 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 291.66 టీఎంసీలుగా నమోదైంది.



2లో

## జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటారా?: హైకోర్టు



2లో

## లోక్‌సభలో పెట్టిన బిల్లుతో దోచుకున్నవారికి బాధ కలుగుతోంది:



2లో

- రాజకీయాల్లో అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు, ముఖ్యంగా జైలుకు వెళ్లినప్పుడు స్వచ్ఛందంగా పదవి నుంచి వైదొలగాలని కిషన్ రెడ్డి అన్నారు.
- ఢిల్లీ మద్యం కుంభకోణంలో జైలులో ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జైలు నుంచే పాలన చేశారని విమర్శించారు.
- తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీ జైలుకు వెళ్లినా రాజీనామా చేయలేదని పేర్కొన్నారు.
- ప్రభుత్వాలను కాపాడాలనుకునే నాయకులకు, పార్టీలకు నైతిక విలువలు అవసరమని తెలిపారు.

# కుట్రలకు పాల్పడే వారిని బయటపెట్టాలని కోరితే..

## నాపైనే కక్షకట్టారు: ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్: సింగరేణి బొగ్గు గని కార్మికులకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవిత బహిరంగ లేఖ రాశారు. టీవీజీకేఎస్ గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన కొప్పుల ఈశ్వర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల చట్టాలకు విరుద్ధంగా పార్టీ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారన్నారు.
" రాజకీయ కారణాలతోనే ఈ ఎన్నిక జరిగింది. సింగరేణి కార్మికుల కోసం పోరాడుతుంటే నాపై కుట్ర పన్నుతున్నారు. భారత రాష్ట్ర సమితిలో జరుగుతున్న పరిణామాలు అందరికీ తెలుసు. నా తండ్రికి రాసిన లేఖను నేను అమెరికా వెళ్లినప్పుడు లీక్ చేశారు. నాపై కుట్రలకు పాల్పడుతున్న వారిని బయటపెట్టాలని కోరితే.. నాపైనే కక్షకట్టారు. ఆ కుట్రదారులే నన్ను వివిధ రూపాల్లో వేధింపులకు గురి చేస్తున్నారు. నేను అమెరికాలో ఉన్న సమయంలోనే గౌరవ అధ్యక్ష ఎన్నిక జరిగింది. చట్టవిరుద్ధంగా టీవీజీకేఎస్ సమావేశం నిర్వహించి ఎన్నుకున్నారు" అని కవిత తెలిపారు.



## రాచకొండ సీపీ ఎదుట లొంగిపోయిన సెంట్రల్ కమిటీ మావోయిస్టు సభ్యులు



హైదరాబాద్: రాచకొండ సీపీ సుధీర్‌బాబు ఎదుట ఇద్దరు సెంట్రల్ కమిటీ మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు. మావోయిస్టు సీనియర్ స్టేట్ కమిటీ సభ్యురాలు కాకరాల సునీత సీపీ ఎదుట లొంగిపోయారు. ఆమె తండ్రి, ఒక విప్లవ రచయితల సంఘం నాయకుడిగా పని చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఇందుకు సంబంధించిన వివరాలును సీపీ వెల్లడించారు.

## 81 ఏళ్ల వృద్ధుడిపై హనీట్రాప్.. లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు



2లో

# పర్యాటక శాఖతో కలిసి

## జంపన్నవాగు అభివృద్ధి: మంత్రి సీతక్క

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మేడారం జాతరకు వసతులు కల్పిస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. పర్యాటకశాఖతో కలిసి జంపన్న వాగును అభివృద్ధి చేస్తామన్నారు. స్మృతి వనాన్ని 29 ఎకరాల్లో ప్రత్యేకంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. సచివాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. "ఆదివాసీ పూజారులతో కలిసి స్మృతివనాన్ని అభివృద్ధి చేయాలని సీఎం ఆదేశించారు. నిధులు మంజూరు చేసినందుకు సీఎం, డిప్యూటీ సీఎంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. తెలుగు ప్రజల గొప్ప జాతర సమ్మక్క సారలమ్మ జాతర. ప్రజలు ఎలాంటి అసౌకర్యానికి గురికాకుండా ప్రభుత్వం రూ.150 కోట్లు మంజూరు చేసింది." అని సీతక్క తెలిపారు.

## అన్నమయ్య జిల్లాలో విషాదం.. ఈతకు వెళ్లి ముగ్గురు ఎంబీఏ విద్యార్థుల మృతి



రాజంపేట: అన్నమయ్య జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. రాజంపేట మండలం బాలరాజుపల్లిలో ఈతకు వెళ్లి ముగ్గురు ఎంబీఏ విద్యార్థులు మృతిచెందారు. ఊబిలో చిక్కుకుని చనిపోయారు. పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. మియాపూర్‌లో దారుణం.. ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురి మృతి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎగువన కురిసిన వర్షాలతో బాలరాజుపల్లి సమీపంలోని చెయ్యేరు నదిలోకి వరదనీరు చేరింది. నదిలో ఈత కొట్టేందుకు అన్నమాచార్య యూనివర్సిటీకి చెందిన 8 మంది ఎంబీఏ ద్వితీయ సంవత్సర విద్యార్థులు వెళ్లారు. మృతులను రాజంపేటకు చెందిన దిలీప్ మణికుమార్ (22), ఒంటిమిట్టకు చెందిన కొత్తూరు చంద్రశేఖర్‌రెడ్డి (22), పోరుమామిళ్లకు చెందిన పి.కేశవ (22)గా గుర్తించారు.

# 81 ఏళ్ల వృద్ధుడిపై హనీట్రాప్..

## లక్షలు కాజేసిన సైబర్ నేరగాళ్లు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: సైబర్ నేరగాళ్ల వంజాకు హైదరాబాద్‌కు చెందిన ఓ వృద్ధుడు చిక్కాడు. అతడి నుంచి రూ. 7.11 లక్షలను కేటుగాళ్లు కాజేశారు. నగరంలోని అమీర్‌పేట్‌కు చెందిన 81 ఏళ్ల వృద్ధుడిని సైబర్ నేరగాళ్లు మోసగించారు. ఆయనతో చనువుగా మాట్లాడుతూ సొమ్మును తస్కరించారు. ఇంకా డబ్బులు అడగటంతో అనుమానం వచ్చిన వృద్ధుడు వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## భావజాల శత్రువు భాజపా.. రాజకీయ విరోధి డీఎంకే: నటుడు విజయ్



తమ భావజాల శత్రువు భాజపా .. రాజకీయ విరోధి డీఎంకే అని టీవీకే అధ్యక్షుడు, నటుడు విజయ్ పేర్కొన్నారు. వచ్చే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకేకు, తమ పార్టీ కి మధ్యే ప్రధాన పోటీ ఉంటుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటి తలుపును తడతామన్నారు. అసెంబ్లీ ఎన్నికల సన్నాహాలను ఉద్ధృతం చేసిన ఆయన.. మదురైలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఈమేరకు ప్రసంగించారు. తనను ఎంత విమర్శిస్తే అంత ఎదుగుతానని వ్యాఖ్యానించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విప్లవం సృష్టిస్తామన్నారు. తాను మధురై ఈస్ట్ నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు.

"కులం కాదు.. మతం కాదు.. తమిళుడికే ప్రాధాన్యం ఇస్తాం. భాజపాతో చేతులు కలిపే ప్రసక్తే లేదు. మనుగడ కోసమే ఇతర పార్టీలు పొత్తు పెట్టుకుంటున్నాయి. అరెస్సెస్ ముందు మనం ఎందుకు తలవంచాలి? తమిళ అస్తిత్వాన్ని ప్రతిపక్షాలు తగ్గిస్తున్నాయి. కచ్చతీవులను శ్రీలంక నుంచి స్వేచ్ఛ కల్పిస్తాం. రాష్ట్ర సీఎం ఎంకే స్టాలిన్ దిల్లీలో రహస్య సమావేశాలు జరుపుతున్నారు. ఆయన పాలనలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది" అని విజయ్ విమర్శలు గుప్పించారు. 2024 ఫిబ్రవరిలో టీవీకేను స్థాపించినప్పటినుంచి భారీ సభను నిర్వహించడం ఇది రెండోసారి. గతేడాది విల్లుపురం జిల్లాలోని విక్రవండిలో తొలి సభ నిర్వహించారు.

# ఉప రాష్ట్రపతి పదవికి జస్టిస్

## బి.సుదర్శన్‌రెడ్డి నామినేషన్ దాఖలు

మొదటిపేజీ తరువాయి

ఉప రాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, శరద్ పవార్ సహా విపక్ష పార్టీల నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్‌సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్, ఎస్పీ నేత రామ్‌గోపాల్ యాదవ్, డీఎంకే తిరుచ్చి శివ, టీఎంసీ నేత శతాబ్ది రాయ్, శివసేన (యూబీటీ) సంజయ్ రౌత్, సీపీఐ(ఎం) జాన్ బ్రిటాస్‌లు ఈ నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొన్నారు. దాదాపు 160 మంది ఎంపీలు ఆయనకు మద్దతుగా సంతకాలు చేసినట్లు సమాచారం. నామినేషన్ పత్రాలను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి రశీదును అందజేశారు. ఈసందర్భంగా జస్టిస్ సుదర్శన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. రాజ్యాంగ విలువలపై నిబద్ధత, వినయభావంతో నామినేషన్ దాఖలు చేస్తున్నానని అన్నారు. తన జీవితం ప్రజాస్వామ్య సంప్రదాయాలతో ముడిపడి ఉందన్న ఆయన.. ప్రతి వ్యక్తి గౌరవం పైనే భారత్ వాస్తవశక్తి ఆధారపడి ఉందన్నారు.

మరోవైపు ఎన్డీయే కూటమి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ ఆగస్టు 20న నామినేషన్ దాఖలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతులమీదుగా ఆయన తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించిన విషయం తెలిసిందే. సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. మొత్తం ఎలక్టోరల్ కాలేజీ సంఖ్య 781 కాగా మెజార్టీ మార్కు 391. అధికార పక్షానికి 422 మంది సభ్యుల మద్దతు ఉంది.

## జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటారా?: హైకోర్టు

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టుపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను రద్దు చేయాలని కోరుతూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణను హైకోర్టు శుక్రవారానికి వాయిదా వేసింది. కేసీఆర్ తరఫున సుప్రీంకోర్టు న్యాయవాది ఆర్యామ సుందరం వాదనలు వినిపించారు. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నిబంధనలు పాటించలేదని కోర్టుకు వివరించారు. నోటీసులు సరైన విధానంలో ఇవ్వలేదన్నారు. అంతేకాకుండా నివేదికను కేసీఆర్, హరీశ్‌రావుకు ఇవ్వలేదని చెప్పారు. కమిషన్ సమర్పించిన నివేదికను ప్రభుత్వం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. రాజకీయంగా భారత రాష్ట్ర సమితికి, కేసీఆర్‌కు నష్టం చేకూర్చేలా నివేదిక రూపొందించారని ఆరోపించారు. ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. విలేకరుల సమావేశంలో సీఎం కమిషన్ నివేదిక వివరాలను తెలిపారని అన్నారు. వెబ్‌సైట్‌లోనూ అప్‌లోడ్ చేశారని, కేసీఆర్‌కు మాత్రం నివేదిక కాపీలు ఇవ్వలేదని, దీనిపై ప్రభుత్వానికి లేఖ రాసినా స్పందన లేదని కేసీఆర్ తరఫు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తెచ్చారు. కమిషన్ నివేదికపై ప్రభుత్వం త్రిసభ్య కమిటీ ఏర్పాటుచేసిందని ప్రభుత్వం తరఫు న్యాయవాది తెలిపారు. అసెంబ్లీలో చర్చించేలా ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తున్నట్లు అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి న్యాయస్థానానికి వివరించారు. ఇద్దరు పిటిషనర్లు అసెంబ్లీలో సభ్యులుగా ఉన్నారని తెలిపారు. అలాంటప్పుడు నివేదికను ఎందుకు బయటపెట్టారని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. మీడియా సమావేశంలో ప్రతి విలేకరికి 60 పేజీల నివేదిక ఇచ్చారని కోర్టుకు తెలిపారు. కోర్టుకు సమర్పించిన నివేదిక కాపీలు సరిగ్గా కనిపించడం లేదని సీజే అన్నారు. ప్రాథమ్య దృష్ట్యా విచారణ ఇవాళే కొనసాగించాలని కేసీఆర్ తరఫు న్యాయవాది కోర్టును అభ్యర్థించారు. కమిషన్ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటారా? అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చ తర్వాత చర్యలు తీసుకుంటారా? అని హైకోర్టు ధర్మాసనం.. ఏజీని ప్రశ్నించింది. ప్రభుత్వ నిర్ణయం చెప్పడానికి సమయం కావాలని ఏజీ సుదర్శన్‌రెడ్డి కోరారు. దీంతో విచారణను హైకోర్టు రేపటికి వాయిదా వేసింది.

## రాచకొండ సీపీ ఎదుట లొంగిపోయిన సెంట్రల్ కమిటీ మావోయిస్టు సభ్యులు

మొదటిపేజీ తరువాయి

"వరవరరావు, గద్దర్ లాంటి విప్లవకారులు వారి ఇంటికి వస్తుండటంతో సునీత మావోయిస్టుల సిద్ధాంతాల వైపు మొగ్గు చూపారు. ఆమె 1986లో పీపుల్స్ వార్ పార్టీలో చేరారు. 1986 ఆగస్టులో టీఎల్ఎన్ దళం గౌతమ్ అలియాస్ సుధాకర్‌ను వివాహం చేసుకున్నారు. విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లో సెంట్రల్ ఆర్గనైజర్‌గా పనిచేశారు. 1992లో నల్లమల అడవుల్లోకి వెళ్లారు. 2001లో ఏవోబీ ప్రాంతానికి, 2006లో దండకారణ్యానికి బదిలీ అయ్యారు. చెన్నూరి హరీశ్ అలియాస్ రమణ కూడా నేడు లొంగిపోయారు. ఆయన పదో తరగతి చదువుతున్నప్పుడు ఏటూరునాగారం బీసీ వెల్ఫేర్ హాస్టల్‌లో మావోయిస్టు సిద్ధాంతానికి ఆకర్షితులయ్యారు. 2024లో ఏసీఎంగా పనిచేశారు. వీరిద్దరూ ఎన్నో ఎన్‌కౌంటర్లలో పాల్గొన్నారు. జనజీవన స్రవంతిలో పాల్గొనడం మంచి పరిణామం" అని సీపీ తెలిపారు.

# లోక్‌సభలో పెట్టిన బిల్లుతో

## దోచుకున్నవారికి బాధ కలుగుతోంది:

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: రాజకీయాల్లో ఆరోపణలు వచ్చినప్పుడు స్వచ్ఛందంగా పదవి నుంచి వైదొలగాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఆరోపణలతో జైలుకు వెళ్లే పదవి నుంచి వైదొలగాలన్నారు. దిల్లీ మద్యం కుంభకోణంలో అరవింద్ కేజ్రీవాల్ 6 నెలలుగా పైగా జైలులో ఉన్నప్పుడు అక్కడే అధికారులతో రివ్యూ మీటింగ్‌లు పెట్టారని విమర్శించారు. జైలు నుంచే పాలన చేసి.. ప్రభుత్వ యంత్రాంగాన్ని భ్రష్టు పట్టించారన్నారు. తమిళనాడులో మంత్రి సెంథిల్ బాలాజీ జైలుకెళ్లినా రాజీనామా చేయలేదని తెలిపారు. ప్రభుత్వాలను కాపాడే నేతలు, పార్టీలకు నైతిక విలువలు అవసరమని పేర్కొన్నారు. దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.."కొందరు నాయకులు బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నారు. దీంతో కేంద్ర ప్రభుత్వం నైతిక విలువలను కాపాడేందుకు రాజ్యాంగ సవరణ తీసుకువస్తోంది. ఇందు కోసం లోక్‌సభలో బిల్లు పెట్టాం. దీన్ని విపక్షంగా తీసుకురావాలని అనుకోవడంలేదు. జేపీసీ ద్వారా దేశంలోని ప్రజలు, మేధావులు, విద్యావంతులు, రాజ్యాంగ నిపుణులు, న్యాయ నిపుణుల సలహాలు తీసుకుంటున్నాం. లోక్‌సభలో పెట్టిన బిల్లు వల్ల దోచుకున్న వారికి కొంత బాధ కలుగుతోంది. కాంగ్రెస్ పార్టీకి ఎందుకు బాధ కలుగుతుందో అర్థం కావడం లేదు. భవిష్యత్తులో జరిగే 3 రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘోరంగా ఓటమి చెందుతుంది" అని కిషన్‌రెడ్డి అన్నారు.

## నాగార్జునసాగర్ జలాశయానికి భారీగా వరద ప్రవాహం..

## 26 గేట్లు ఎత్తి నీటి విడుదల

మొదటిపేజీ తరువాయి

శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద

శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం మరింత పెరుగుతోంది. జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి వరద వచ్చి చేరుతోంది. శ్రీశైలం ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో 4,98,022 క్యూసెక్కులు వస్తోంది. జలాశయం నుంచి 5,13,540 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 30,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 29,595 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. 10 స్పిల్‌వే గేట్లను 18 అడుగుల ఎత్తి.. 4,18,630 క్యూసెక్కులు నాగార్జునసాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 881.60 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 197.01 టీఎంసీలుగా నమోదైంది.

# నిధుల వరద

- రాబోయే మేడారం మహా జాతరకు రూ.150 కోట్ల కేటాయింపు
- వీటిలో ఐదు కీలక శాఖలకు రూ.90.87 కోట్ల నిధులు
- ఈ సారి ఐదు నెలల ముందే నిధులు విడుదల
- పారదర్శకంగా, శాశ్వత, నాణ్యతతో పనులు చేపట్టేందుకు అవకాశం
- 2024 జాతరకంటే రూ.45 కోట్లు నిధులు అదనం
- జనవరి 28నుంచి 31వ తేదీ వరకు జరగనున్న మహాజాతర
- కోటిన్నర మందికి పైగా భక్తులు వస్తారని అంచనా




వరంగల్ : తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన మేడారం సమ్మక్క, సారలమ్మ మహా జాతరకు ప్రభుత్వం రూ.150కోట్ల నిధులను కేటాయించింది. వీటిలో కీలకమైన పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ, ఇరిగేషన్, గిరిజన సంక్షేమశాఖ, ఆర్‌డబ్ల్యూఎస్(పారిశుద్ధ్యం) శాఖలకే రూ.90.87కోట్ల నిధులు కేటాయించారు. వచ్చే ఏడాది జనవరి 28వ తేదీ నుంచి నాలుగురోజుల పాటు జరిగే మహాజాతరకు కోటిన్నర మందికి పైగా భక్తులు పాల్గొంటారనే అంచనాలతో ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన వసతులు, సౌకర్యాలు కల్పించటంతో పాటు ప్రశాంతంగా తల్లులను దర్శించుకునేలా ఏర్పాట్లు చేసేందుకు ప్రభుత్వం భారీగా నిధులు కేటాయింపులు చేసింది. ఐదు నెలల ముందే నిధులు విడుదల కావటంతో నాణ్యతతో పనులు నిర్వహించేలా అధికారయంత్రాంగం దృష్టి పెట్టే అవకాశం ఉంది. పదేళ్ల తరువాత భారీ మొత్తంలో నిధులు కేటాయింపులు చేయటంతో హర్షం వ్యక్తం అవుతోంది.

### రూ.150 కోట్లు కేటాయింపు...

మేడారం మహాజాతరకు ప్రభుత్వం రూ.150కోట్ల నిధులను విడుదల చేస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. వచ్చే ఏడాది జనవరి 28వ తేదీ నుంచి 31వ తేదీ వరకు నాలుగు రోజుల పా టు మహాజాతరను నిర్వహించనున్నా రు. తెలుగు రాష్ట్రాలతో పాటు ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌తో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ప్రకృతి దైవాలైన సమ్మక్క సారలమ్మలను దర్శించుకునేందుకు రానున్నారు. 2026 మహాజాతరకు సుమారు కోటిన్నర మందికి పై గా భక్తులు పాల్గొంటారనే అంచనాలతో శాశ్వత నిర్మాణాలతో పాటు రహదారులు, తాగునీటి సదుపాయాలు, విద్యుత్, పారిశుధ్యం, మరుగుదొడ్ల నిర్మాణం తదితర అభివృద్ధి పనులకు ప్రభుత్వం నిధుల కేటాయింపులు చేసింది. వీటిలో మంత్రి సీతక్క ప్రాతినిధ్యం వహిస్తున్న పంచాయతీరాజ్‌శాఖకు అత్యధికంగా రూ.51.30కోట్ల నిధులు కేటాయించారు. ఆర్అండ్‌బీ శాఖకు రూ.9.95కోట్లు, నీటిపారుదలశాఖకు రూ.5.90కోట్లు, గిరిజన సంక్షేమశాఖ(ఇంజనీరింగ్ విభాగం)కు రూ.8.57కోట్లు, ఆర్‌డబ్ల్యూఎస్, పారిశుద్ధ్యం కోసం రూ.15.15కోట్ల నిధులు కేటాయించారు. వివిధ అభివృద్ధి పనులకే రూ.90.87కోట్లు కేటాయించారు. అలాగే మిగతా 15శాఖలకు 59.13కోట్లు కేటాయించారు. ఇందులో ప్రధానంగా జిల్లా పంచాయతీ అధికారికి రూ.11.62కోట్లు అత్యధికంగా కేటాయించగా, పోలీసుశాఖకు రూ.14.50కోట్లు, రెవెన్యూశాఖకు రూ.14.38కోట్లు, దేవాదాయశాఖకు రూ.1.75కోట్లు కేటాయించారు.

కాగా, జాతరలో ఈసారి భక్తులు అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులు కసరత్తు చేస్తున్నారు. గత జాతర కంటే మరింత విస్తృతంగా, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. భారీగా సీసీ కెమెరాలు, డ్రోన్ ద్వారా నిఘా ఏర్పాటు చేయనున్నారు. అత్యవసర వైద్య సేవ కేంద్రాలు, ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌లు, ఉచిత బస్సుల సంఖ్య పెంచటం, తాత్కాలిక వసతి గృహాలను ఏర్పాటు చేయటం వంటి అదనపు సౌకర్యాలు కల్పించేలా అధికారులు దృష్టి పెట్టారు. మొత్తంగా రికార్డు స్థాయిలో మేడారం జాతరకు ఈసారి రూ.150కోట్ల నిధులను ప్రభుత్వం కేటాయించింది. తెలంగాణ ఏర్పడిన తరువాత తొలిసారిగా 2016లో జరిగిన మేడారం మహాజాతరకు అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.150.50కోట్లు కేటాయించింది.

### మహాజాతరకు భారీ నజరానా

కాంగ్రెస్ ప్రభుత్వం మేడారం మహాజాతరపై ప్రత్యేక దృష్టి పెట్టింది. సీఎం రేవంత్‌రెడ్డికి సమ్మక్క, సారలమ్మల సెంటిమెంట్ ఉండటంతో మహాజాతర అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారు. 2023 ఫిబ్రవరి 6వ తేదీన హాత్ సే హాత్ జోడో యాత్రను రేవంత్‌రెడ్డి మేడారం నుంచే ప్రారంభించి సక్సెస్ అయ్యారు. అదే సెంటిమెంట్‌తో తల్లుల జాతర అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

2024లో ఫిబ్రవరిలో జరిగిన మహాజాతరకు రెండు నెలల సమయమే ఉన్నప్పటికీ రూ.105కోట్లు ఇవ్వగా, తాజాగా ఐదు నెలల ముందే మహాజాతర కోసం రూ.150కోట్లు కేటాయించారు. ప్రధానంగా తెలంగాణ ఏర్పడిన తరువాత మేడారం జాతర అభివృద్ధికి పాలకులు ప్రత్యేకంగా దృష్టిసారించారు. 2014, జూన్ 2న స్వరాష్ట్రం సిద్ధించినప్పటి, తొలి జాతరకు మాత్రం 2016 ఫిబ్రవరిలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహించింది. 2016లో భారీ స్థాయిలో మేడారం జాతరకు రూ.150.50కోట్లు కేటాయించింది. స్వరాష్ట్రంలో భారీగా నిధులు కేటాయించి, గిరిజన జాతర వైభవాన్ని విశ్వవ్యాప్తం చేయాలని సంకల్పించింది. దీంతో మేడారం భక్తుల్లో ఆనందం వ్యక్తమైంది. అయితే 2018 జాతర కోసం అధికారులు రూ.175కోట్లతో మొదట ప్రతిపాదనలు పంపించారు. కానీ, రూ.85.55కోట్లు మాత్రమే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయించింది. దీంతో రెండేళ్లకే మేడారం జాతరకు రూ.69.95కోట్ల కోత పడింది. ఆ తరువాత 2020లో జరిగిన మేడారం జాతర కోసం అధికారులు రూ.128కోట్లతో ప్రతిపాదనలు పంపిస్తే అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం రూ.75కోట్లు మాత్రమే కేటాయించింది. 2022లో కూడా ప్రభుత్వం రూ.75కోట్లే కేటాయించింది. దీంతో బీఆర్ఎస్ ప్రభుత్వం మేడారం జాతరపై చిన్నచూపు చూస్తోందనే విమర్శలు వినిపించాయి. 2014 జాతరకు ఎన్నికల కోడ్ పేరుతో గత ప్రభుత్వం నిధులు కేటాయింపులు చేయకుండా చేతులెత్తేసింది. సెప్టెంబరు, అక్టోబరు నెలలోనే మహాజాతరకు నిధులు కేటాయించాల్సి ఉన్నప్పటికీ, గత ప్రభుత్వం ఆ దిశగా దృష్టి సారించలేదు. దీంతో 2023 డిసెంబరు 7న కాంగ్రెస్ ప్రభుత్వం రావటంతో మేడారం జాతరకు రూ.105కోట్లు కేటాయించింది. మహాజాతరకు కేవలం రెండు నెలల గడువే ఉన్నప్పటికీ యుద్ధప్రాతిపాదికన అభివృద్ధి పనులు చేపట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి మేడారం మహాజాతరకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ఐదు నెలల ముందే మహాజాతరకు రూ.150కోట్లు కేటాయించారు. నిధులు కేటాయింపులు ముందుగా జరగటంతో టెండర్ల ప్రక్రియ సాఫీగా జరగటంతో పాటు ఇతర పనులను నాణ్యతతో చేపట్టే అవకాశం ఉంటుంది.

### అభివృద్ధికి మరింత ఊతం

మేడారం మహాజాతరకు ప్రభుత్వం రూ.150కోట్లు విడుదల చేయటంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహాజాతరకు ఇంత భారీ మొత్తంలో నిధులు కేటాయించారని పేర్కొన్నారు. మేడారం మహాజాతరలో భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించటంతో పాటు మరింత అభివృద్ధి చేస్తామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలతోపాటు గిరిజన సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌లకు మంత్రి సీతక్క ఓ ప్రకటనలో ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# మహంకాళి నగర్ కాలనీ లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 22**

కూకట్పల్లి 124 ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగుడా పరిధిలోని ఈటీవీలో కురుస్తున్న భారీ వర్షాలతో మహంకాళి నగర్ కాలనీ లో డ్రైనేజీ పొంగి వరద నీరు రోడ్డుపై ప్రవహిస్తూ ఇబ్బందిగా ఉందని కాలనీ వాసులు సమస్యను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యను పరిశీలించడం జరిగింది. కాలనీ లో రోడ్డుపై ప్రవహిస్తున్న వరద నీరును వెంటనే క్లియర్ చేసి సమస్యను పరిష్కరించాలని జల మండలి అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రగతి నగర్ నుండి నుండి వస్తున్న డ్రైనేజీ నీరును ఎల్లమ్మచెరువులో కలవకుండా దారి మళ్లించే విధంగా జరుగుతున్న పైప్ లైన్



నిర్మాణ పనులు పూర్తయితే సమస్య శాశ్వతంగా పరిష్కరించబడుతుందని తెలియచేసారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భారీ వర్షాలు కురవడంతో కాలనీ లలో వరద నీరు రోడ్లపై ప్రవహిస్తూ సమస్యలు వస్తున్నాయని, వాటిని కూడా జి.ఎచ్.ఎం.సి, మాన్ సున్ మరియు హైడ్రా సిబ్బంది సకాలంలో స్పందించి వెంటనే పరిష్కరిస్తున్నారని అన్నారు. భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఎటువంటి ఇబ్బందులు కలిగిన,(ఎలక్ట్రికల్, రోడ్డు, డ్రైనేజీ, మంచి నీటి) వంటి సమస్య లు ఎదురైన, వెంటనే సంబంధిత అధికారులకు గాని, మాకు గాని, మా కార్యాలయంకు గాని సంప్రదించాలని తెలియచేసారు. అదేవిధంగా వర్షాలను దృష్టిలో పెట్టుకొని లోతట్టు ప్రాంతాల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, జిహెచ్ఎంసి అధికారులు మరియు మాన్ సున్ ఎమర్జెన్సీ టీమ్స్ , డిజాస్టర్ మేనేజ్మెంట్ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎటువంటి ఇబ్బంది లేకుండ చూడలని తెలియచేసారు. కార్యక్రమంలో లద్దే నాగరాజు, దాతి రమేష్, నిరంజన్, షౌకత్ అలీ మున్నా, గురునాథ్, కాశప్ప, కాంతప్ప, విజయ్, రాకేష్, హీరా లాల్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# పదిహేనేళ్ల తర్వాత పేద ప్రజల సొంతింటి కల ప్రజా ప్రభుత్వంలో నెరవేర్చింది

- **ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.21)**
**జనసముద్రం న్యూస్**



భువనగిరి మండలంలోని బండ సోమరం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పట్టు వస్త్రాలను పెట్టిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.గృహ ప్రవేశం చేసిన లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా ఇండ్లు లేక అవస్థలు పడుతున్న మాకు రేవంత్ రెడ్డి సర్కారు మా సొంతింటి కలను నెరవేర్చిందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పచ్చిమట్ల శివరాజ్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి,స్థానిక నాయకులు,లబ్ధిదారులు పాల్గొన్నారు.

# పిల్లలకు ఆస్తులు ఇవ్వడం కంటే స్వచ్ఛమైన ఆక్సిజన్ ఇవ్వండి.....

- **హరిత మిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్న.....**

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 21**



మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన గుండాల రంజిత్.వెంకటలక్ష్మి కుమారుడు డాక్టర్ శిరీష్ కుమార్. డాక్టర్ అంజలి పెళ్లి రోజు సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపి వారికి మందరం.షో మొక్కలు బహుకరించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.......ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 17 సంవత్సరాలుగా రాబోయే భావితరాలకు కోసం నా జీవితం చేసి అంతరించి పోతున్న జీవవైవిధ్యాన్ని పరిరక్షించేందుకు నా భాద్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షిస్తున్నాను. మీరు కూడా మీ వంతు కృషి చెయ్యాలని అన్నారు. మీకు టైమ్ లేకుంటే మాకు చెప్పితే మీ పేరుతో మేము మొక్కలు నటుతమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గుండాల నర్సయ్య. గుడెల్లి బిక్షపతి.దొనుక ఉప్పలయ్య. టీచర్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే

- **గాయపడ్డ వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే**
- **కోటి రూపాయల నగదు,ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాడ్ చేసిన బండారి లక్ష్మారెడ్డి**

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.21)**
**జనసముద్రం న్యూస్**

రామంతాపూర్ కరెంట్ షాక్ ఘటనలో ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే.ఈ





నేపథ్యంలో బాధితులకు న్యాయం చేయాలంటూ వారు కోరడం జరిగింది.గోకుల్ నగర్ లో శ్రీకృష్ణ శోభాయాత్రలో విద్యుత్ షాక్ తో ఐదుగురు మృతి చెందడం బాధాకరం అని ఎమ్మెల్యే తెలిపారు.మృతులు రాజేంద్రరెడ్డి, వికాస్, శ్రీకృష్ణ, శ్రీకాంత్, సురేష్ యాదవ్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు .అలాగే గాయపడ్డ వారిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలనివారిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి అని ఆయన అన్నారు.వారు కోలుకునే వరకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని ఆయన సూచించారు.వారికి అన్ని విధాలా అండగా ఉంటాను అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గ్రంథాలయం చైర్మన్ కు సన్మానం

**జనసముద్రం న్యూస్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.**



దమ్మపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు పర్యటించిన సందర్భంగా దమ్మపేట మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ కు సాలువాతో ఘనంగా సన్మానించారు. ఆయన మాట్లాడుతూ
దమ్మపేట నూతన గ్రంథాలయ భవనమున నిర్మించాలని కోరారు. ఈ మేరకు దమ్మపేటలో ఖాళీగా ఉన్న ఆర్ అండ్ బి ప్రభుత్వ స్థలము ను పరిశీలించారు. త్వరలో గ్రంథాలయ భవనమును మంజూరుకు ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిన్న శెట్టి సత్యనారాయణ. చిన్న శెట్టి చిట్టిబాబు. పగడాల రాంబాబు. కోరుకొండ భాస్కరరావు. మురారి. చిన్న శెట్టి గోపి. నాగరాజు. సూరిబాబు. గోపి. రమేష్.మధు. తదితరులు పాల్గొన్నారు.

# స్వాషా నిత్యజీవితంలో భాగం కావాలి.

- **మన శక్తి చేతుల్లోనే ఉంది.**
- **మాజీ రాజ్యసభ సభ్యుడు మాజీ హోం శాఖ మంత్రి తూళ్ల దేవేందర్ గౌడ్.**

**మహేశ్వరం, ఆగస్టు 21, జన సముద్రం న్యూస్ మహేశ్వరం ప్రతినిధి:**

మన శ్వాస స్వామి శక్తి మన చేతుల్లో ఉందని మాజీ రాజ్యసభ సభ్యుడు మాజీ హోంశాఖ మంత్రి తుళ్ళ దేవేందర్ గౌడ్ అన్నారు. గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని దేవేంద్ర విద్యాలయం,సాక్రిడ్ పాత్స్ ఆధ్వర్యంలో శ్వాస స్వామి శక్తి అనే కార్యక్రమంలో దేవేంద్ర విద్యాలయ డైరెక్టర్ విజయేందర్ గౌడ్, కరస్పాండెంట్ శ్వేత, ఫౌండర్ ఆఫ్ శ్వాస ఉష తో కలిసి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్వాస అనేది మన దైనందిన జీవితానికి మనలోని అంతర్గత శక్తిని మేలుకొల్పవడానికి శ్వాస స్వామి శక్తి ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. మనసును సమతుల్యం చేయడానికి మన శరీరాన్ని శక్తివంతం చేయడానికి శ్వాస స్వామి శక్తి క్రియాశీలకంగా పని చేస్తుందని ఆయన





వ్యాఖ్యానించారు. విద్యార్థి దశ నుండే పెద్దల వరకు శ్వాసను పరిచయం చేయడం ద్వారా మంచి ఆరోగ్యం, దృష్టి కోణం స్థితప్రజ్ఞతను పెంపొందించుకోవడానికి ఇది ఒక మంచి మార్గమని ఆయన పేర్కొన్నారు. మన రోజువారి దైనందిన జీవితాన్ని అంతర్గత శక్తితో నడిపించేదే శ్వాస స్వామి శక్తి అని ఆయన తెలిపారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా శ్వాస స్వామి శక్తి అనే కార్యక్రమాన్ని దేవేంద్ర విద్యాలయం, సాక్రిడ్ పాత్స్ ఆధ్వర్యంలో తుక్కుగూడ లోని దేవేంద్ర విద్యాలయంలో ప్రారంభించడం జరుగుతుందని ఆయన తెలిపారు. విద్యార్థులు మనోధైర్యం కోల్పోకుండా ఏవైనా సమస్యలు ఉద్భవిస్తే వాటిని ఎదుర్కొనే శక్తి సామర్థ్యాలు మనం కల్పించుకోవాలని ఆయన అన్నారు. మన దైనందిన జీవితంలో యోగ ప్రతి ఒక్కరికి ఆరోగ్యరిత్యా ఎంతో క్రియాశీలకంగా ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. మనిషికి పిరికితనం, భయం ఉంటే జీవితంలో ఏం సాధించలేమని ఆయన అన్నారు. ప్రతిరోజు ఉదయాన్నే యోగాసనాలు చేయడం వలన బీపీ, షుగర్ తో పాటు ఇతర వ్యాధులు దరిచేరకుండా ఉంటాయని ఆయన తెలిపారు. నేటి సమాజంలో శ్వాస స్వామి శక్తి అనే కార్యక్రమాన్ని దేవేంద్ర విద్యాలయంలో సిలబస్ లో భాగంగా నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. యోగ ప్రతి ఒక్కరికి జీవితంలో ఒక దిక్సూచిగా నిలుస్తుందని ఆయన తెలిపారు. ఈ శ్వాస స్వామి శక్తి అనే కార్యక్రమాన్ని రాష్ట్ర, జిల్లా స్థాయిలో తీసుకుపోయే విధంగా దేవేంద్ర విద్యాలయ సంస్థ కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎస్. మాధవి శాస్త్రి, వైస్ ప్రిన్సిపాల్ కె. ఉషారాణి, డాక్టర్ వినయేంధర్ గౌడ్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఇక్బాల్ దేవేంద్ర విద్యాలయ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.21)**
**జనసముద్రం న్యూస్**



యాదగిరిగుట్ట పట్టణంలో మున్సిపల్ నూతన కార్యాలయానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య భూమీ పూజ చేసి పనులను ప్రారంభించారు.అనంతరం 12,9,10 వార్డుల నుండి పాతగుట్ట చేంజ్ పోస్ట్ వెనుకాల వరకు నిర్మాణం చేయనున్న సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధిలు అందించిన మైనంపల్లి హనుమంతరావు

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఆగస్టు 21**



మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు ఆధ్వర్యంలో మౌలాలి డివిజన్ కు చెందిన షేక్ రషీద్ కు 36,000/%-% వేల రూపాయల చెక్ మరియు షేక్ కైరునిస కి 38,000/%-% వేల రూపాయల చెక్లు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు చేయించి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బాధిత కుటుంబం అన్నగారి సేవా సహకార్యాన్ని చెప్పుతూ హృదయపూర్వకంగా ధన్యవాదాలు చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమానికి బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మల్కాజ్గిరి ఇన్చార్జి లక్ష్మీకాంత్ రెడ్డి, 138 డివిజన్ ప్రెసిడెంట్ పోతుల వినోద్ యాదవ్,సీనియర్ నాయకులు వెంకన్న,చింకుశ్రీనివాస్ , హమీద్, చందు ,సలీం, అజయ్, షకీల్, నరసింహ, భాగ్యరాణి,అఫ్రూజ్, ఎల్లం, నర్సింగ్ రావు ,బీమ్ రాజ్ ,కుమార్, యూసుఫ్ బాయ్ ,భాను, నాని, నవీన్ ,అరవింద్, రమేష్, భరత్ ,దినేష్ మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ప్రేక్షకుల హృదయాల్లో మెగాస్టార్ చిరంజీవిది చెరగని ముద్ర..

- **మరిన్ని సినిమాలు తీసి ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి..**




**జనసముద్రం కరీంనగర్ ఆగస్టు 21**

సుదీర్ఘ కాలం పాటు వెండితెరపై విలక్షణమైన నటనతో ప్రేక్షకుల హృదయాల్లో మెగాస్టార్ చిరంజీవి చెరగని ముద్ర వేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో మెగాస్టార్ చిరంజీవి మరిన్ని మంచి సినిమాలు తీస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలన్నారు. మెగాస్టార్ కు మరింత మంచి పేరు వస్తుందని తెలిపారు. మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం హైదరాబాదులో జరిగే వేడుకలకు కరీంనగర్ జిల్లా నుంచి చిరంజీవి యువత తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల వెంకటేశ్ ఆధ్వర్యంలో 400 మంది మెగా అభిమానులు తరలి వెళ్లారు. హైదరాబాద్ తరలి వెళ్లే వాహనాల ర్యాలీని కరీంనగర్ జిల్లా బెజ్జంకి మండలంలో దేవక్కపల్లిలో వెలిచాల రాజేందర్ రావు జెండా ఊపి ప్రారంభించారు.

# ఆర్డిఓ పరిధిలో పలు భూ సమస్యలు పరిష్కారం.....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**జన సముద్రం న్యూస్ : ఆగస్టు 21 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్**



భూ భారతి పోర్టల్ లో కొన్ని మాడ్యూల్స్ లో భూ సమస్యలు ఆర్డిఓ పరిధిలో పరిష్కారం చేయడం జరుగుతుందని, దరఖాస్తుదారులు అనవసరంగా కలెక్టరేట్ కు వచ్చి ఇబ్బంది పడవద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ భారతి చట్టంలోని కొన్ని మాడ్యూల్స్ లో పరిష్కారం ఆర్.డి.ఓ స్థాయిలో లభిస్తుందని కలెక్టర్ తెలిపారు. వాటిలో 1. మార్కెట్ విలువ 5 లక్షల కంటే తక్కువ ఉన్న మిస్సింగ్ సర్వే నెంబర్ 2. భూ విస్తీర్ణ సవరణ 3. పట్టా పాస్ పుస్తకం డిజిటల్ సైన్ 4. పట్టా పాస్ పుస్తకం లోని పేరు సవరణ 5. పెండింగ్ మ్యూటేషన్ 6. పెండింగ్ సక్సేషన్ 7. నాలా 8. కోర్ట్ కేసు పిపిబి మరియు 9. నాల నుండి అగ్రికల్చర్ మార్చుకొనుట వంటి సమస్యలు ఆర్డిఓ కార్యాలయంలో పరిష్కారం అవుతాయని, వీటి కోసం అనవసరంగా కలెక్టరేట్ కు వచ్చి ప్రజలు ఇబ్బంది పడవద్దని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.21)**
**జనసముద్రం న్యూస్**



మోటకొండూరు గ్రామానికి చెందిన రేగు చంద్రశేఖర్ కుమార్తెతో,మాజీ ఎంపిటిసి కల్నె ఐలయ్య కుమారుడికి జరిగిన వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.వారితో పాటు మాజీ డిసిసిబి చైర్మన్,టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి,బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి క్యామ మల్లేష్ మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

**జన సముద్రం న్యూస్ : ఆగస్టు 21 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**

భూ సమస్యల పరిష్కారానికి అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కాల్వ శ్రీరాంపూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. శ్రీరాంపూర్ మండలంలోని కూనారం, ఇదులాపూర్ గ్రామంలో మిస్సింగ్ సర్వే నెంబర్ పట్టా కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. అనంతరం జాఫర్ ఖాన్ పేట, ఇదులాపూర్ గ్రామం లోని అప్పర్ ప్రైమరీ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.



పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతి ఒక విద్యార్థికి కనీస విద్యా ప్రమాణాలు ఉండేలా చూడాలని, పిల్లలకు చదవడం తో పాటు చదివింది అర్థం చేసుకునేలా గ్రహణశక్తి పెంపోందించాలని అన్నారు. అంగన్వాడీ సెంటర్ లను పరిశీలించి ఎంత మంది పిల్లలు వస్తున్నారు. ఎలాంటి ఆహారం ఇస్తున్నారు, హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు.



ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దార్ జగదీశ్వర్ రావు, డి.టి. శంకర్, సర్వేయర్ రాజు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.21)**
**జనసముద్రం న్యూస్**

వలిగొండ మండలం నాతళ్ళగూడెం గ్రామంలో జూకంటి మనోహర లింగస్వామి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గోని కుటుంబ సభ్యులకు నూతన వస్త్రాలను బహుకరించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు



# ఉప్పల్‌లో మట్టి వినాయకుల పంపిణీ

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.21)**
**జనసముద్రం న్యూస్**



ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఉప్పల్ గణేష్ ఉత్సవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఆకుల మహేందర్ ముందుండి నిర్వహించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయకుల పంపిణీతో పాటు ప్లాస్టిక్ రహిత సమాజం కోసం జూట్ బ్యాగుల వినియోగాన్ని ప్రోత్సహిస్తూ సహాయ ఫౌండేషన్ ఈ కార్యక్రమాన్ని ప్రతీ ఏటా నిర్వహిస్తోంది.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ సమితి మాజీ అధ్యక్షులు జెట్ట కిషోర్ కుమార్,భాషపల్లి నిరంజన్ చారి,ఏమండ్ల రాంరెడ్డి,న్యూ భరత్ నగర్ కాలనీ అధ్యక్షుడు కాడిగే శేఖర్,గడ్డం పాపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కవ్వాల్ అభయారణ్యంలో పులుల వన్య ప్రాణుల సంరక్షణ కు ప్రమాద సూచికలు బోర్డులు ఏర్పాటు చేయాలి

- **భారీ వాహనాల రాకపోకలు ఏర్పాటు జరిగినందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి**
- **వాహనాల వేగ నియంత్రణ బోర్డుల ను ఏర్పాటు చేయాలి**

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఆగస్టు 22**

ఖానాపూర్ నియోజకవర్గంలోని కవ్వాల్ పులుల రక్షణ ప్రాంతంలో ప్రధాన ముఖ ద్వారం వద్ద ఏర్పాటుచేసిన పులుల ప్రతిమలను శుభ్రంగా ఉంచాలని వన్యప్రాణుల సంరక్షణ బోర్డులను నియమించాలని వాహనదారులకు వాహన వేగ నియంత్రణ బోర్డు సూచికలను ఏర్పాటు చేయాలని వాహనదారులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. కవ్వాల్ పులుల అభయారణ్యం నుండి రాష్ట్ర ప్రభుత్వం భారీ వాహనాల రాకపోకలను ప్రారంభించడంతో ముందుగా ఎలాంటి ప్రమాదాలు జరగకుండా వాహనాల నుండి వన్యప్రాణులకు గాని ,వన్యప్రానుల నుండి వాహనా దారులకు గాని ఎలాంటి ప్రమాదాలు



జరగకముందే ప్రమాద హెచ్చరిక బోర్డులను వాహన నియంత్రణ బోర్డులను ఏర్పాటు చేస్తే వాహనదారులకు ముందస్తుగా మూల మలుపుల కడ ప్రమాద సూచికలను సూచిస్తే వన్యప్రాణుడు ఎక్కువగా సంచరిస్తున్న ప్రదేశాలలో ప్రమాద హెచ్చరిక బోర్డులను నిర్మిస్తే తగు జాగ్రత్తలు తీసుకుంటారని కోరుతున్నారు. 2012వ సంవత్సరంలో ప్రారంభమైనప్పటి కేంద్ర రాష్ట్ర ప్రపంచ పర్యాటక ఐక్యరాజ్యసమితి నుండి ఎన్నారైల నుండి జంతు ప్రేమికుల నుండి అనేక విధాలుగా ఎకో టూరిజం నుండి భారీ వాహనాల రాక నుండి ఆదాయం వచ్చినప్పటికీ మూల మలుపుల దగ్గర ప్రమాద సూచికలు టైగర్ జోన్ పరిధిలో గల తపాలపూర్ నుండి నిర్మల్ జిల్లా పాండ్వాపూర్ వరకు అదిలాబాద్ జిల్లా కొత్తపేట తనిఖీ కేంద్రం వరకు ఎలాంటి ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకపోవడం జాలి కంచె ఏర్పాటు చేయకపోవడం స్పీడ్ గన్



కెమెరాలను అమర్చకపోవడం పలు విధాలుగా పర్యాటకులు అడపాదడపా వస్తున్న వాహనాల్లో రోడ్డుకు ఇరువైపులా ఉండి చెత్త ప్లాస్టిక్ తో పాటు పలుచోట్ల మద్యం బాటిళ్లు కాళీగా పడేయడం లాంటివి ప్రస్తుతం మొదలుకొని అడవిలో చెత్తాచెదారం వేయకుండా ఒక తొట్టె గా ఏర్పాటు చేసి వాహనదారులు ఆ ప్రదేశాలలో మాత్రమే చెత్తను వేసేలా చెత్త కుండీలను ఏర్పాటుచేసి అడవిలో పరిశుద్ధంగా ఉండేలా చూడాలని అంటున్నారు. ముందస్తుగా సూచికలను గుర్తించేలా ఉండాలని ఎలాంటి ప్రమాదాలు జరగకముందే అటవీశాఖ అధికారులు వాటిపై తగు చర్యలు తీసుకోవాలని వాహనదారులు స్థానిక ప్రజలు కోరుతున్నారు. ముఖ్యంగా ప్రధాన ముఖద్వారం వద్ద ఉన్న పులుల ప్రతిమలను శుభ్రంగా ఉంచి వాటికి కొత్త పూతలతో ఉంచాలని జంతువు ప్రేమికులకు స్వాగతం పలికేలా ఉండాలని జంతువు ప్రేమికులు కోరుతున్నారు.

# జగిత్యాల లో గణేష్ నవరాత్రి ఉత్సవాల కొరకు దేవిశ్రీ గార్డెన్ లో సమావేశం - సీఐ కరుణాకర్

**జగిత్యాల నియోజకవర్గము ఆగష్టు 21 (జానసముద్రం న్యూస్ )**

జగిత్యాల నియోజకవర్గం లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ప్రశాంతంగా వాతావరణంలో జరుపు కోవాలని జగిత్యాల పట్టణ సిఐ కరుణాకర్ గారు కోరారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ గారి ఆదేశాల మేరకు, డిఎస్పీ రఘు చందర్ గారి సూచనల మేరకు రేపు అనగా తేదీ:22.08.2025 శుక్రవారం రోజు ఉదయం 11 గంటలకు పట్టణంలోని దేవిశ్రీ గార్డెన్ లో నిర్వహించే సమావేశంలో గణేష్ మండపాల నిర్వాహకులు తప్పనిసరిగా హాజరుకావాలని సిఐ గారు ఒక ప్రకటనలో కోరారు.

# తూంగురు కండ్ల పెల్లి గ్రామాల మధ్య పెద్దవాగు బ్రిడ్జి కుంగుబాటు ? -మాజీ జెడ్పి చైర్పర్సన్ దావ వసంత పరిశీలన

**జగిత్యాలనియోజకవర్గం ( జనసముద్రం న్యూస్)ఆగస్ట్ 21**



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగురు కండ్లపెల్లి గ్రామాల మధ్య ఉన్న పెద్ద వాగు బ్రిడ్జి అకాల వర్షాలతో కుంగిపోయింది. ఈ సంఘటనను మాజీ జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ సోమవారం నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నేరేళ్ల సుమన్ గౌడ్, మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ, మాజీ పాక్స్ చైర్మన్ సాగి సత్యం రావు, లింగన్న, రామన్న, రామ చంద్రం, కొమురవెల్లి, శేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు

# దోమల నియంత్రణకు నడుం కట్టండి.

- **ప్రిన్సిపాల్ డాక్టర్ సంగీ రమేష్.**

**మహేశ్వరం, ఆగస్టు 21, జన సముద్రం న్యూస్ ప్రతినిధి:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహేశ్వరం లో జంతు శాస్త్ర విభాగం, జాతీయ సేవా పథకం సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ దోమల దినోత్సవం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ సంగి రమేశ్ మాట్లాడుతూ.. దోమలు అత్యంత ప్రమాదమని కుట్టకుండా జాగ్రత్త పడాలనే నినాదంతో ఇంటింటికి వెళ్లి తమ గ్రామ ప్రజలకు దోమల వల్ల కలిగే వ్యాధులు



మలేరియా, డెంగ్యూ, చికున్ గున్యా గురించి గ్రామంలో దోమల లార్వాలు ఎదగకుండా ,టైర్లల్లో ,కొబ్బరిచిప్పలలో పగిలినకుండలలో నిల్వ ఉన్న నీటిని తొలగించి దోమల పెరుగుదల నివారణ చర్యలు చేపట్టి అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో జంతు శాస్త్ర విభాగాధిపతి ఎన్. శ్రీదేవి ఆధ్వర్యంలో దోమల వలన వ్యాప్తి చెందే వివిధ రకాల వ్యాధులు ,దోమలను నిర్మూలించె మార్గాలను గూర్చి విద్యార్థులు వారి అభిప్రాయాలను పోస్టర్ల ద్వారా వ్యక్తపరిచారు. అనంతరం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో అధ్యాపకులు, విద్యార్థులు విధిగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఇంతియాసుద్దీన్ ఫారూఖి , డాక్టర్ ఉపేంద్ర, నరేందర్ రెడ్డి, డాక్టర్ శ్రీహరి రెడ్డి డాక్టర్ ఫర్ హత్ నాస్రీన్, డాక్టర్ గోపాల్, చిన్నోజి, యం సునీత, రవళిక,సన్నీ తదితరులు పాల్గొన్నారు.

# విద్యా"ఆలయం" భవితకు మూలం అనిల్ కుమార్ యాదవ్

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఆగస్టు 22**



శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని 106 డివిజన్ లోని గోపి నగర్ ప్రాంతంలో ప్రాథమిక పాఠశాలను సందర్శించిన నియోజకవర్గ కాంగ్రెస్ సీనియర్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు,స్థానికులతో మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్న అనంతరం పాఠశాల ఆవరణలో కావలసిన ప్రాథమిక మరమత్తులు,సౌకర్యాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి సామేల్ కార్తీక్, కాటా నరసింహ గౌడ్, యువజన, విద్యార్థి నాయకులు పాల్గొన్నారు

# ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం

**కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఆగస్టు**

ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జి మద్దిలేటి మాదిగ హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 26 కల్వకుర్తి పట్టణ కేంద్రానికి గౌ శ్రీ మంద కృష్ణ మాదిగ రానున్నారు కావున కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో ఉన్న గ్రామాల నుండి పెన్షన్ దారులను అత్యధికంగా తరలించచలని నాయకులను కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట



ప్రకారం పెన్షన్ పెంచాలని రాష్ట్ర వ్యాప్తంగా సన్నాహక సమావేశాలు జరుగుతున్నాయి అందులో భాగంగా కల్వకుర్తి పట్టణకి రానున్నారు 26 న జరిగే సమావేశం విజయవంతం చేయాలని అందుకోసం ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు పనిలో ఉండాలి ఇక నుండి నాయకులు అందరూ కూడా ఎవరు కూడా ఇంచార్జి అనే ట్యాగ్ వాడకుండా అందరూ సమన్వయంగా పని చేయాలి పిలుపునిచ్చారు గమనిక :- కల్వకుర్తి లో ఎవరు కూడా ఇంచార్జి అనే పేరు వాడకూడదు అందరూ కూడా మీటింగ్ విజయవంతం చేయడానికి పని చేయండి ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు మబ్బు సాయిలు, విరస్వామి, రాదా కృష్ణ, నాని, విష్ణు, శేఖర్ వెంకటయ్య పరమేష్ పరుశరాములు విజయ్ దేవర

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించేసిన జన్నారం తాజా మాజీ ఎంపీపీ

- **దాతలు ఎవరైనా ఉంటే సహాయాన్ని అందించగలరు యువశక్తి యూత్**

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఆగస్టు 22**



పొనకల్ గ్రామంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన పాత పొనకల్ వాసి కోదూరి శేఖర్ కుటుంబానికి తాజా మాజీ ఎంపీపీ మాదాడి సరోజన 5000/- రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, యువశక్తి యూత్ అధ్యక్షుడు కుదురుపాక పవన్ కల్యాణ్ సభ్యులు మరిపెల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.మృతుడు కోదూరి శేఖర్, భార్యకు ఒక కుమారుడు ఉన్నాడు సేవాదయగుణంగాల వారు ఎవరైనా తమ వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించాలని యువశక్తి యూత్ గౌరవ అధ్యక్షులు మ్రరిపల్లి శేఖర్ కోరారు.

# సిపిఐ పార్టీలో తండ్రి బాటలో తనయుడు.

- **సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలలో అరుదైన సంఘటన.**

**జనసముద్రం న్యూస్ 22 ఆగస్ట్ 2025 ఎల్కతుర్తి మండలం.**

ఎల్కతుర్తి మండలం కేంద్రంలోని గోపాల్ పూర్ గ్రామానికి చెందిన వుట్కూరి రాములు గత కొన్ని సంవత్సరాలుగా సిపిఐ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తు ఎదిగిన కమ్యూనిస్టు పార్టీ లీడర్ వుట్కూరి రాములు హన్మకొండ జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఈ



తరుణంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4 వ మహాసభలు ఆగస్టు 20 నుండి 22 వరకు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, గాజుల రామారం మహారాజ ఫంక్షన్ హాల్లో జరుగుతున్న మహాసభలో తండ్రి తో పాటు ఇటీవల క్రియాశీలకంగా హన్మకొండ జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న వుట్కూరి ప్రణీత్ గౌడ్ ప్రతినిధిగా ఎన్నికై మహాసభలో



పాల్గొనడంతో ఈ తరంలో కమ్యూనిస్టు పార్టీలో పనిచేసి ఒకే మహాసభలో ఇద్దరు ఒకేసారి పాల్గొనడంతో పలువురు అభినందించారు.

# ఎల్కతుర్తి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో విద్యార్థులతో పనులు చేపిస్తున్న ఉపాధ్యాయులు.

● **విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.**

**జనసముద్రం న్యూస్ 22 ఆగస్ట్ 2025 ఎల్కతుర్తి మండలం.**





ఎల్కతుర్తి మండలం లో ఉన్నటువంటి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో బుధవారం రోజున విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి,వారి భవిష్యత్తుకు బాట వేయాల్సిన ఉపాధ్యాయులు గడ్డి తొలగించే పనులు చేయించారు. విద్యార్థులను పాములు తేలు కుడితే ఎవరి బాధ్యత ఎల్కతుర్తి లోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో చెత్తను తొలగించి, పక్కన వేసే ఫొటోలను పలువురు తల్లిదండ్రులు తమ ఫోన్లలో తీశారు. పాఠశాలలను శుభ్రంగా ఉంచడానికి నలుగురు ఆయాలను (స్కావెంజర్లు) ప్రభుత్వం నియమించిందని,వారితో కాకుండా విద్యార్థులతో పనులు చేయించడం ఏమిటని విద్యార్థులకు పాములు తేలు కుడితే ఏమవుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పాఠశాలల్లోని బాత్రూములు కూడా విద్యార్థులతోనే శుభ్రం చూపిస్తున్నారని తెలియజేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం లేదని తల్లిదండ్రులు తెలియజేస్తున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు మంచి విద్య మంచి భోజనం అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతుంది కానీ విద్యార్థులకు మాత్రం ప్రభుత్వం చెప్పినట్టుగా ఏ ఒక్కటి కూడా అమలు కావడం లేదని తల్లిదండ్రులు ఆవేదనను తెలియజేస్తున్నారు. పాఠశాల ప్రాంగణంలో వందల సంఖ్యలో విషపూరితమైన పాములు తేళు సంచరిస్తూ ఉంటే విద్యార్థులతో గడ్డి తొలగించే పనులు చేపట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు విషయమై ప్రిన్సిపాల్ హేమలత ను వివరణ కోరగా ఈ విషయం తన దృష్టికి రాలేదన్నారు. విద్యార్థులతో ఇలాంటి పనులు చేయించ కుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. పాఠశాలలో అన్ని పనులు విద్యార్థుల తోనే చేయిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు తెలుపుతున్నారు విద్యార్థులకు మంచి విద్య నాణ్యమైన భోజనం అందించమని ప్రభుత్వం చెబుతూ ఉంటే ఉపాధ్యాయులు మాత్రం విద్యార్థులతో పనులు చేయించడం పట్ల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# వసతి గృహ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన మెరుగైన విద్య అందించాలి

● **పి ఓ కుష్బూ గుప్త**

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఆగస్టు 22**





ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన మెరుగైన విద్య అందించాలని ఉట్నూర్ సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బు గుప్తా అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండల కేంద్రంలో గల గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లను సందర్శించి రిజిస్టర్లు, పరిసరాలు, కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో అన్ని సదుపాయాలు కల్పించి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించే దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించడంలో నిర్లక్ష్యం వహించిన డిప్యూటీ వార్డెన్ కు షో కాజ్ నోటీసు జారీ చేశారు. విధుల పట్ల సమయపాలన పాటించని ఎస్.జి.టి. ఉపాధ్యాయునికి షో కాజ్ నోటీసు జారీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిలువకుండా నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి రోజు వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించి, సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఔషధాలను, రిజిస్టర్ లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం

**యాదాద్రి భువనగిరి జిల్లా (ఆగస్టు.21) జనసముద్రం న్యూస్**





భువనగిరి మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.నమాత్పల్లి గ్రామంలో హెచ్ఎండీఏ,ఎస్సీ సబ్ ప్లాన్, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 50 లక్షల రూపాయలతో. బండసోమారం గ్రామంలో హెచ్ఎండీఏ, ఎస్సీ సబ్ ప్లాన్, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 65 లక్షల రూపాయలతో.బండసోమారం నుండి కంచనపల్లి బీటీ రోడ్డుకు సి.ఆర్.ఆర్ నిధులు 2 కోట్ల 70లక్షల రూపాయలతో. గౌస్ నగర్ గ్రామంలో హెచ్ఎండీఏ,ఎస్సీ సబ్ ప్లాన్,ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 40 లక్షల రూపాయలతో.ఎర్రంబెల్లి గ్రామంలో హెచ్ఎండీఏ, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులు 35లక్షల రూపాయలతో. తుక్కపురం గ్రామంలో హెచ్ఎండీఏ, ఎంజిఎన్ఆర్ఇజిఎస్, ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 52లక్షల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసారు.

# జగిత్యాల జిల్లా ఫిజియోథెరపీనూతన కార్యవర్గం ఏకగ్రీవం



**కోరుట్ల నియోజకవర్గం, (ఆగస్టు 21) (జనసముద్రం న్యూస్ ):** మెట్‌పల్లి పట్టణంలోని ఫిజియోథెరపీ జిల్లా కార్యవర్గాన్ని బుదవరం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు జిల్లా అద్యక్షులుగా డాక్టర్ వొల్లాల అశోక్ కుమార్,ఉపాధ్యక్షురాలుగ డాక్టర్ గుడ్ల లక్ష్మి, ప్రదాన కార్యదర్శిగా డాక్టర్ మహమ్మద్ అజరుద్దీన్ , కోషాదికారిగ డాక్టర్ ఎం డి యాకూబ్ , గౌరవ అద్యక్షులుగా డాక్టర్ పత్తిపాక గంగదర్, ఉమ్మడి కార్యదర్శిగా డాక్టర్ హరీష్ ఎన్నికయ్యరు . కార్యక్రమములో డాక్టర్ లు అనిల్‌కుమార్ ,శివకుమార్ ,ప్రశాంత్, సతీష్, అనిల్ కుమార్,అజీమ్, మల్లేష్,మైమూనా తబస్సుమ్, రమ్య, మనీషా ,స్వప్న పాల్గున్నారు

# బాల్య వివాహాలను అరికట్టాలి-ఆర్డీఓ




కావలి డివిజన్ పరిధిలో బాల్య వివాహాలను బాధ్యతగా అరికట్టాలని ఆర్డీవో వంశీకృష్ణ సూచించారు.తన కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధికారి సురేష్, డీఎస్పీ శ్రీధర్,కమిషనర్ శ్రావణ్ కుమార్ తో కలిసి సమావేశం నిర్వహించారు.ఈ నేపథ్యంలో బాల్య వివాహాలు ఎలా అరికట్టాలి,వాటి నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలు గురించి వివరించారు.బాల్య వివాహాలతో చిన్నారుల జీవితం ఆరోగ్య పరంగా దెబ్బతింటుందన్నారు.కనుక బాల్య వివాహాలను సమూలంగా అరికట్టే దిశగా ముందడుగులు వేయాలని ఆర్డీఓ వంశీకృష్ణ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

# తెలంగాణా బ్రాహ్మణ ఆర్గనైజేషన్ కార్యదర్శి గా రమేష్ శర్మ మునుగోటి

**రాయికల్ ఆగస్ట్ 21 ( జనసముద్రం న్యూస్ )**



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం కు చెందిన తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గా జగిత్యాల జిల్లా బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు మోతె ఉమాకాంత్, కార్యదర్శిగావున్నా మునుగోటి రమేష్ శర్మలను నియమిస్తూ తెలంగాణ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ మంగళవారం డి స్ ర్ గార్డెన్, హన్మకొండలో ధ్రువీకరణ పత్రం అందజేశారు. వీరి నియామకం పట్ల రాయికల్, జగిత్యాల బ్రాహ్మణ సంఘం సభ్యులు, తెలుగు పండితులు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# గణేష్ మండపాలకు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి

**జన సముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం,ఆగస్టు 21, మెదక్ జిల్లా**




మండల వ్యాప్తంగా గణేష్ మండపాలను ఏర్పాటు చేసే నిర్వాహకులు పోర్టల్ లో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని ఎస్సై నారాయణ గౌడ్ తెలిపారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని నిమజ్జనం సమయంలో జాగ్రత్తలు పాటించాలని అలాగే డీజే లు పెట్టడానికి అనుమతి లేదని తెలిపారు.

# విద్యార్థులకు టిఫిన్ బాక్స్ లు అందజేత

**జనసముద్రం న్యూస్, శంకరంపేట మండలం, ఆగస్టు 21, మెదక్ జిల్లా**



మండలంలోని మల్లుపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు దివంగత కొత్త వెంకటేశం యొక్క 17వ వర్ధంతి సందర్భంగా వారి సతీమణి కొత్త రత్నమ్మ మరియు కుమారులు కొత్త వెంకట సత్యనారాయణ, కొత్త నరేష్ బాబు లు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు టిఫిన్ బాక్స్ లు ప్రదానం చేశారు అనంతరం వారు మాట్లాడుతూ మా నాన్న గారి జ్ఞాపకార్థం ముమ్ముందు కూడా పాఠశాలకు కావాల్సిన బోధనోపకరణాలను తమ వంతు సహాయంగా చేస్తామని అన్నారు. విద్యార్థులు కూడా శ్రద్ధగా చదువుకొని ఉన్నత విద్యను అభ్యసించి గ్రామానికి, పాఠశాలకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తెలిపారు.

# మండలంలో ఈఎస్ఐ ఆస్పత్రి ని నిర్మించండి

**జనసముద్రం న్యూస్, చిన్న శంకరంపేట మండలం, ఆగస్టు 21, మెదక్ జిల్లా**



మండలంలో చుట్టూ పక్కల చాలా పరిశ్రమలు ఉన్నందువల్ల ఒక ఈఎస్ఐ డిస్పెన్సరీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని మెదక్ పార్లమెంట్ సభ్యుడు రఘునందన్ రావుకి ఢిల్లీలోని కార్యాలయంలో బీజేపీ మండల అధ్యక్షుడు పోగుల రాజు, మెదక్ జిల్లా మాజీ అధ్యక్షుడితో కలిసి వినతిపత్రం అందజేశారు రాజు మాట్లాడుతూ కార్మికులు అస్పత్రికి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని ఈఎస్ఐ డిస్పెన్సరీ హాస్పిటల్ వల్ల స్థానిక ప్రజలకు అలాగే కార్మికులకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. సానుకూలంగా స్పందించిన రఘునందన్ రావు వెంటనే కేంద్ర కేబినెట్ కార్మిక శాఖ మంత్రివర్యులు మాండవీయ గారితో మాట్లాడి ఈఎస్ఐ డిస్పెన్సరీ హాస్పిటల్ వచ్చేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారని రాజు అన్నారు.

# జిల్లా వ్యాప్తంగా నియమ నిబంధనలు పాటించని , కనీస వసతులు లేని ప్రైవేట్ జూనియర్ ఒకేషనల్ కళాశాలలను తనిఖీ చేయాలి

● **ఏ.ఐ.ఎస్.బి పెద్దపల్లి జిల్లా కన్వీనర్ ఈర్ల రామచందర్**

**జన సముద్రం న్యూస్ : ఆగస్టు 21 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ )**



పెద్దపల్లి జిల్లాలో ప్రైవేట్ జూనియర్ కళాశాలలు , ఒకేషనల్ జూనియర్ కళాశాలలను తనిఖీ చేయాలని ఆలిండియా స్టూడెంట్ బ్లాక్ (ఏ.ఐ.ఎస్.బి) పెద్దపల్లి జిల్లా కన్వీనర్ ఈర్ల రామచందర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కల్పన కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కళాశాలను తనిఖీ చేసి నియమ నిబంధనలు పాటించని కళాశాలలపై చర్యలు తీసుకోవాలని అలాగే కనీస వసతులు లేని కళాశాలలు ఎన్నో ఉన్నాయని గ్రౌండ్ పార్కింగ్ లాంటి విషయాలు ఎన్నో ఇంకా వినతి పత్రం ద్వారా తెలియజేశారు.

# స్థానిక ప్రథమ పౌరులు లేకపోవడంతో భారీ వర్షాల వల్ల నియోజక వర్గ పట్టణ గ్రామ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఆగస్టు 22**



ఖానాపూర్ నియోజకవర్గంలోని పట్టణ గ్రామ పల్లెలో స్థానిక ప్రథమ పౌరులు లేకపోవడంతో భారీ వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు కాలనీలో వాడల్లో భారీగా నీరు చేరడంతో చెత్తాచెదారం ఎక్కడికక్కడినే పేరుకు పోవడంతో ప్రజలు ఎవరికి ఫోన్ చేసి చెప్పాలో ఏ వార్డు నెంబర్ ను అడిగా లో ఏ అధికారిని అడగాలో ఏ నాయకుడికి చెప్పాలో తెలియక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలు ఇప్పటి వరకు ఎప్పుడు జరుగుతాయో నిర్ధారించక పోవడంతో ప్రజల్లో తీవ్ర అసహనం పేర్కొంటుంది ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలను నిర్ధారించి తొందరగా స్థానిక ప్రథమ పౌరులను నియమించి పట్టణ గ్రామ వార్డుల పౌరులను ప్రజా ప్రతినిధులను నియమించి ఏర్పాటు చేయాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

# ఖానాపూర్ నియోజకవర్గంలో రోడ్ల బలోపేతం కాదు,విస్తరణ అభివృద్ధికి అధిక నిధులు ఇవ్వండి

- మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఆగస్టు 22**

ఖానాపూర్ నియోజకవర్గంలో రోడ్ల స్ట్రెంతే నింగ్ (బలోపేతం)కోసం కాకుండా రోడ్ల విస్తరణ అభివృద్ధికి అధిక నిధులు కేటాయించాలని రోడ్లు మరియు భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఖానాపూర్ నుండి బెల్లాల్, ఖానాపూర్ నుండి తర్లపాడు,ఉట్నూర్ నుండి గుడిహత్నూర్,ఉట్నూర్ నుండి హస్నాపూర్ నార్నూర్ చౌరస్తా,కలమడుగు నుండి జన్నారం,జన్నారం నుండి కవల్ రోడ్లను విస్తరణ



చేయాలని వినతి పత్రం ఇచ్చారు వెంటనే మంత్రి స్పందించి ప్రిన్సిపాల్ సెక్రటరీ వికాస్ రాజ్ ఇవ్వని హ్యామ్ ప్రాజెక్ట్ లో పెట్టాలని ఆదేశించారు. పైన పేర్కొన్న రోడ్లు అన్ని హ్యామ్ ప్రాజెక్ట్ లో స్ట్రెంతే నింగ్ (బలోపేతం)చేయాలని మంజూరు ఇచ్చారు కానీ వెడల్పు చేయాలని నిర్ణయం తీసుకోలేదు అందుకని ఆ రోడ్లను బలోపేతం కాదు వెడల్పు చేయని కోరడం జరిగింది.ఈ రోడ్లలో అనునిత్యం అధిక వాహనాలతో పాటు ప్రజలతో రద్దీగా ఉంటుందని తెలిపారు. ఈ రోడ్ల గుండా ప్రజలు కాలినడకన వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ రోడ్లను విస్తరించాలని గ్రామస్తులు పలుమార్లు విన్నవిస్తున్నారని అన్నారు. రోడ్లను వెడల్పు చేయడం అనివార్యమని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు వెంటనే రోడ్డు వెడల్పు చేసేందుకు అనుమతులు ఇవ్వాలని పేర్కొన్నారు,మరియు మరిన్ని అభివృద్ధి అంశాల పై చర్చించడం జరిగింది..

# బోడుప్పల్ కమిషనర్ మందలించిన మంత్రి శ్రీధర్ బాబు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఆగస్టు.21)**
**జనసముద్రం న్యూస్**



బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దానగళ్ళ యాదగిరి ఆధ్వర్యంలో ఐటి,కమ్యూనికేషన్,వాణిజ్య పన్నుల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబును సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి 13 డివిజన్లో అనేక పనులు వాయిదా పడ్డాయని గతంలో తీర్మానం చేసిన పనులు కూడా వాయిదా పడ్డాయని,ఆ పనులు త్వరగా పూర్తయ్య విధంగా సహకరించాలని కోరడమైనది.మంత్రి వెంటనే స్పందించి బోడుప్పల్ కమిషనర్ శైలజ కు ఫోన్ చేసి 13 డివిజన్లో ఉన్న పనులన్నీ త్వరగా పూర్తిచేయాలని,దానగళ్ళ యాదగిరి సహకరించమని కోరడమైనది.ఈ కార్యక్రమంలో కొండ శ్రీనివాస్,మల్లెపాక శంకర్,భూషి భగవంతు,శేఖర్ కాంత్,రవిగౌడ్,ధూంధాం శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ విశిష్ట సంస్కృతికి ప్రతీక బోనాలు

- కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్

**కల్వకుర్తి జన సముద్రం న్యూస్ ఆగస్టు**



కడ్తాల్ మండలం చల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలో వంపుగూడ గ్రామాలలో అన్ని కుల సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ గారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమ్మవారిని దర్శించుకున్నారు ఈ సందర్భంగా గ్రామస్తులు శాల్వాతో సన్మానించారు ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ మన ప్రాంతంలో వర్షాలు విరివిగా కురవాలని, పాడి పంటలతో ప్రతి ఒక్కరు కలకలలాడాలని,గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో ఆర్థికాభివృద్ధి చెందాలని, గ్రామ ప్రజలు పూర్తి ఆరోగ్యంతో ఉండాలని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దైవభక్తితో బోనాల కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలంగాణ సంస్కృతికి ప్రత్యేకమైన గుర్తింపు ఉందని మన సంస్కృతికి విశిష్ట ప్రతీక బోనాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి దశరత్ నాయక్ సర్పంచ్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనరసింహారెడ్డి గంప శ్రీను

# జగిత్యాల జిల్లా మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.

**జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్సేన్**

ఎమ్మెల్యే నివాసంలో జగిత్యాల మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. సమీక్ష సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి జగిత్యాల పట్టణానికి మంజూరు చేసిన 50 కోట్లు మరియు జగిత్యాల లో విలీనం చేసిన ప్రాంతాలకు కేటాయించిన 20 కోట్ల ప్రతిపాదనలపై చర్చించి సూచనలు చేశారు జగిత్యాల పట్టణంలో ముఖ్యమైన డ్రైనేజీలు గంజ్ నాల, ధర్మపురి రోడ్డు



అన్నపూర్ణ నుండి సుమంగళి గార్డెన్స్, చింతకుంట డ్రైనేజీలు నిర్మాణం పట్టణంలో ప్రతి పార్కులో, టి ఆర్ నగర్ హౌసింగ్ బోర్డు చింతకుంట నూకపల్లి పార్కులలో క్రీడా స్థలాల ఏర్పాటు, స్థలాన్ని బట్టి ఓపెన్ జిమ్ లు, వాలీబాల్ బాస్కెట్బాల్, టెన్నికాయిట్, కోర్టు ల ఏర్పాటు ఎక్కడైతే ప్రజలు చాలా సంవత్సరాలు ఉంటున్నారు ఆయా ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు రోడ్డు, డ్రైనేజీ వ్యవస్థ కు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రజలకు అత్యవసరమైన పనుల ఎంపిక పై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వం ద్వారా మంజూరైన నిధులు,ప్రతి పైసా సక్రమ వినియోగానికి అధికారులు కృషి చేయాలి. కార్యక్రమంలో కమిషనర్ స్పందన ,పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్,డి ఈ లు వరుణ్,ఆనంద్, ఏ ఈ లు శరన్ అనిల,తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో పేరుకుపోయిన పారిశుద్ధ్య మును వెంటనే తొలగించాలి

- బిళ్ళ కంటి సూర్యం
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 21**

మహబూబాబాద్ జిల్లా మండలంలోని వివిధ గ్రామపంచాయతీలో పేరుకుపోయిన పారిశుద్ధ్యలను వెంటనే తొలగించాలని సిపిఐఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి బిళ్ళ కంటి సూర్యం డిమాండ్ చేశారు సిపిఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బయ్యారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కి పేరుకుపోయిన పారిశుద్ధ్యల్ని వెంటనే తొలగించాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఈ కార్యక్రమం ఉద్దేశించి కామ్రేడ్ సూర్యం మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో పేరుకుపోయిన పారిశుద్ధ్య కుప్పలు తెప్పలుగా పేరుకుపోయాయి అన్నారు వీటి వలన దోమల ఈగల బెడదలు విపరీతంగా పెరిగిపోయాయని ఈ దోమల వలన గ్రామంలో విసిజరాలు వస్తున్నాయని మలేరియా డెంగ్యూ టైఫాయిడ్ వంటి వ్యాధులు ప్రబలి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు .కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక



గ్రామపంచాయతీలో పారిశుధ్యం మడకేసిందని, గ్రామాలలో కనీసం బీచింగ్ కూడా వేసే పరిస్థితి లేదని అన్నారు పారిశుధ్యమును తొలగింపు కోసం గ్రామపంచాయతీల కు ట్రాక్టర్లు ఇప్పించారని ఆ టాక్టర్లకు నేడు డీజిల్ కరువైపోయిందని దేనితో పార్రుత్యా కార్మికులకు తీవ్రమైన పని భారం పెరిగిపోయిందని అన్నారు పారిశుద్ధ్యమును తొలగించి గ్రామాలలో బ్లీచింగ్ వేయాలని హెల్త్ క్యాంపు నిర్వహించాలని అన్నారు మిషన్ భగీరథ తో అన్ని గ్రామాలలో మంచినీరు అందిస్తున్నారు మిషన్ భగీరథ పైపులు పలికి అక్కడ బురద నీరు చేరుకొని ఆ నీరు మరల పైపులకు వచ్చి ఆ వచ్చిన నీటిని ప్రజలు తాగుతుంటే నేడు ప్రజలు అనేక రోగాల పాడిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అధికారులు కాంగ్రెస్ ప్రభుత్వం జోక్యం చేసుకొని గ్రామపంచాయతీ ఇవ్వాల్సిన డబ్బులను వెంటనే రిలీజ్ చేసి పారిశుద్ధ్యని వెంటనే తొలగించాలని గ్రామంలో అందరికీ నాణ్యమైన మంచినీరు అందించాలని



గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ వేయా లని హెల్త్ క్యాంపు నిర్వహించాలని డిమాండ్ చేశారు లేనియెడల ప్రజా ఉద్యమాల్ని తీవ్రతరం చేస్తానని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు ఉమ్మ గాని సత్యం బయ్యారం టౌన్ నాయకులు గుర్రం పూర్ణ మేకపోతుల శ్రీను బత్తుల కృష్ణ ,ఎస్కే జానీ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# పట్టణంలోని గీతాంజలి స్కూల్స్ ఆధ్వర్యంలో మాక్ ఎలక్షన్స్ ఘనంగా నిర్వహించబడింది

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఆగస్టు 21**






మహబూబాబాద్ పట్టణంలోని గీతాంజలి స్కూల్స్ ఆధ్వర్యంలో మాక్ ఎలక్షన్స్ ఘనంగా నిర్వహించబడింది దీనిలో భాగంగా ఎన్నికలు ఎలా జరుగుతాయి ప్రజాప్రతినిధులను ఎలా ఎన్నుకుంటారు భారత రాజ్యాంగం యొక్క విలువలు ఏంటివి వాటి సంబంధించిన ప్రతి ఒక్క విషయంపై ఓటు యొక్క హక్కు ఓటుకు సంబంధించిన పూర్తి వివరాలను వివరిస్తూ ఈరోజు ఘనంగా ఎన్నికల పోలింగ్ నిర్వహించారు దీనిలో భాగంగా పాఠశాల గీతాంజలి స్కూల్స్ డైరెక్టర్ శ్రీ కోనకంచి రామకృష్ణ గారు మాట్లాడుతూ భారత రాజ్యాంగం యొక్క విలువ వాటి యొక్క ప్రాముఖ్యత భారతదేశంలోని ఉన్న ఎన్నికల కమిషనర్ ఎన్నికలు ఎలా నిర్వహిస్తారు అనే ప్రధానమైన విషయంపై పిల్లలకు చాలా చక్కగా వివరించారు అనంతరం పిల్లలందరూ పోలింగ్ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు పోలింగ్ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులే ముఖ్యమైన ప్రభుత్వ ఆఫీసర్ల పనితీరును తెలియజేస్తూ వాళ్ల లాగా ఈరోజు పని చేశారు ఈ విజయవంతమైన కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రియాంక సర్కార్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# శ్రీ సుబ్రహ్మణ్య అకాడమీలో పేరెంట్స్ టీచర్స్ సమావేశం



వింజమూరులోని రాజీవ్ నగర్ నందు విశిష్ట ఫలితాలకు వేదికగా నిలుస్తున్న శ్రీ సుబ్రహ్మణ్య నవోదయ,కోరుకొండ సైనిక్,ఎంసెట్ అకాడమీలో నెలవారి పేరెంట్స్ మరియు టీచర్స్ సమావేశమును విద్యాసంస్థ డైరెక్టర్ బి సురేంద్ర రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సురేంద్ర రాజు మాట్లాడుతూ తల్లిదండ్రులు వారి బిడ్డలపై పెట్టుకున్న నమ్మకాన్ని నిజం చేసేలా ప్రతి నెలా ఈ పేరెంట్ టీచర్ మీటింగ్ జరపడం తమ విద్యాసంస్థ యొక్క ప్రత్యేకత అని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో విద్యార్థులు వారాంతరము మరియు రోజు వారీగా రాసిన పరీక్షల ఆధారంగా పిల్లలు ఏ విధంగా ఉత్తమ ఫలితాల దిశగా ముందుకు సాగుతున్నారో అనే విషయాలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే మునుపటికి మరియు ప్రస్తుతానికి సమగ్రంగా మార్పులను గుర్తించి వారి తల్లిదండ్రులకు తెలియపరచి ప్రతి పేరెంట్ గర్వపడేలా శ్రీ సుబ్రహ్మణ్యలో విద్యార్థుల కోసం విభిన్న తరహాలో విద్యా వసతులను మెరుగు పరుస్తున్నామని సంస్థ డైరెక్టర్ సురేంద్ర రాజు తెలిపారు.విద్యార్థి స్థాయి ఏదైనా విశిష్ట ఫలితాలే లక్ష్యంగా నూతన విద్యా విధానంతో ముందడుగులు వేస్తున్నామన్నారు.ఎన్నో కార్పోరేట్ కళాశాలల నందు అపార అనుభవం గడించి అంకితభావాలు కలిగిన డైరెక్టర్ బి సురేంద్ర రాజు నిర్వహణలో ప్రారంభించిన శ్రీ సుబ్రహ్మణ్య అకాడమీ ప్రారంభించిన సంవత్సరం నుండి ఎన్నో విజయాలు సాధిస్తూ ఎల్లప్పుడూ ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధను చూపిస్తూ ఉండటం గొప్ప విషయమని విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.నెల్లూరు,విజయవాడ విద్యాసంస్థల నందు అపార అనుభవం గడించిన అధ్యాపకులచే క్రమశిక్షణతో ముందుకు పోతున్న ఏకైక విద్యాసంస్థ శ్రీ సుబ్రహ్మణ్య అని వారు కొనియాడారు.ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు నవోదయ అప్లికేషన్లు కొరకు ఇంకా అవకాశం కలదని అడ్మిషన్లు కొరకు వింజమూరులోని శివాలయం వెనుక భాగంలో రాజీవ్ నగర్ బ్రాంచ్ నందు మరియు 7382214380 మొబైల్ నెంబర్ ను సంప్రదించగలరని డైరెక్టర్ సురేంద్ర రాజు తెలియజేశారు.

# ప్రతీ అన్నం మెతుకుపై ఎవరికి చెందాలో రాసిపెట్టి వుంటుంది

- మీ మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్
- అన్నం పరబ్రహ్మ స్వరూపం. అన్నం పారవేయవద్దు. పంచి పెడదాం
- సాయంత్రం వేళల్లో కూడా ఆగని అన్నదాన సేవలు

**జనసముద్రం న్యూస్ కరీంనగర్ జిల్లా ఆగస్టు 21**

గురువారం రోజు డాక్టర్.ముస్కు ఆనంద రెడ్డి కీ సంబంధించిన ఒక ఫంక్షన్ నందు మిగిలిన ఆహార పదార్థాలను తీసుకుని వచ్చి రాజన్న ఆలయం వద్ద దాదాపు 400 మంది పేదలకు అన్నార్తులకు, మరియు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, అంతే కాకుండా మీఇంట్లో గాని ఫంక్షన్ హాల్లో కానీ ఆహార పదార్థాలు (కూరగాయల వంటకాలు మాత్రమే) మిగిలితే పారవేయకుండా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులకు సమాచారం అందిస్తే వారు పంపమన్న చోటికి పంపించండి. అట్టి ఆహార పదార్థాలు ట్రస్టు



సభ్యులు పంపిణీ చేస్తారని, అన్నం పారవేయవద్దు పంచి పెడదాం అన్న కాన్సెప్ట్ తో ముందుకెళ్తున్న మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు వారికి సమాచారం అందించాలని ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, వొడ్యాల వేణు, గజ్జెల శ్రీనివాస్,నక్క వేణు, పసుల శ్రీధర్, గుమ్మి పవన్ కుమార్, వాసాల రవి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఒంటిమిట్ట, పులివెందుల జడ్పీటీసీ విజయంపై నేతలు, కార్యకర్తలకు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు

-రానున్న విజయాలన్నీ మనవే
- సంక్షేమం - అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృత ప్రచారం నిర్వహించండి
- ముద్దు కృష్ణారెడ్డి, లతా రెడ్డిలకు ప్రత్యేక శుభాకాంక్షలు





ఒంటిమిట్ట (జనసముద్రం న్యూస్), ఆగస్టు 21:
ఉమ్మడి కడప జిల్లాలోని పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చారిత్రాత్మక ఘట్టంగా అభివర్ణించారు. "ఈ గెలుపు సాధారణ విజయం కాదు. రాబోయే ఎన్నో విజయాలకు ఇది తొలి అడుగు. ఇకపై తెలుగుదేశం కూడా 'ఢీ అంటే ఢీ' అని నిరూపించింది" అని ఆయన వ్యాఖ్యానించారు. బుధవారం రాత్రి అమరావతిలో ఇరు మండలాల పార్టీ నేతలు, కార్యకర్తలతో చంద్రబాబు సమావేశమయ్యారు. జడ్పీటీసీ సభ్యులుగా ఎన్నికైన లతారెడ్డి, ముద్దుకృష్ణారెడ్డిలను ఆయన ప్రత్యేకంగా అభినందించి, "మీ కృషి వల్లే ఈ ఫలితం సాధ్యమైంది" అని పేర్కొన్నారు.

"ప్రజాస్వామ్యం గెలిచింది, అరాచకం ఓడిపోయింది"

చంద్రబాబు మాట్లాడుతూ – "పులివెందులలో తెలుగుదేశం విజయం ప్రజాస్వామ్య శక్తి గెలిచిన ప్రతీక. ప్రజలు ఇచ్చిన నమ్మకాన్ని నిలబెట్టి సమర్థ పాలన అందిస్తే ఇలాంటి ఫలితాలు తప్పక వస్తాయి. ఇకపై అక్కడ అరాచకానికి తావు లేదు. వైకాపా రౌడీయిజం, అక్రమ రాజకీయాలు మీ కృషితో ఓడిపోయాయి" అని అన్నారు.

కార్యకర్తల సమస్యలకు ఎప్పుడైనా స్పందించాలని నేతలకు సూచిస్తూ, "పగలు – రాత్రి అనే తేడా లేకుండా మీ సమస్యలకు పరిష్కారం చూపించాలి. పార్టీ శక్తి అంటే కార్యకర్త. వారికి అండగా నిలబడటమే నాయకుడి బాధ్యత" అని తెలిపారు.

"రానున్న విజయాలన్నీ మనవే"

"పులివెందుల, ఒంటిమిట్ట విజయమే కాదు, రాబోయే రోజుల్లో జరగబోయే ఎన్నికలన్నీ మనవే. ప్రతి స్థానాన్ని ఇదే ఉత్సాహంతో గెలుచుకోవాలి. కూటమి పాలనపై ప్రజలు విశ్వాసంతో ఉన్నారు. మనం కూడా వినయంతో, సౌమ్యంగా ప్రజలతో మెలగాలి. అహంకారం వల్లే చెడ్డపేరు వస్తుంది. కొన్ని చోట్ల కొందరి ప్రవర్తన పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తోందని సమాచారం వస్తోంది. అలాంటి విషయాలను ఇక సహించము" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

సంక్షేమం – అభివృద్ధి పథకాలపై విస్తృత ప్రచారం చేయాలి

ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేర్చే విధంగా విస్తృత ప్రచారం చేయాలని ఆయన సూచించారు. "వర్గపోకడలు పక్కన పెట్టి అందరూ ఏకతాటిపై నడవాలి. సమష్టిగా కృషి చేస్తే పార్టీ మరింత బలపడుతుంది. రాబోయే ఎన్నికల్లో విజయ పరంపర కొనసాగుతుంది" అని చెప్పారు.

పార్టీ పూర్తిగా అండగా ఉంటుంది

"ఎన్నికల్లో మీరు చూపిన కృషి అభినందనీయం. ఈ ఉత్సాహం కొనసాగిస్తే మన గెలుపు ఖాయం. పార్టీ అన్నివిధాలా మీకు అండగా ఉంటుంది. ప్రతి కార్యకర్తకు అండగా నిలబడి, ఒక్కో గ్రామం నుంచి విజయ గాధను రాయాలి" అని చంద్రబాబు భరోసా ఇచ్చారు.

ఈ సమావేశంలో మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, సవిత, బీసీ జనార్దనరెడ్డి, ఎమ్మెల్యేలు ఆదినారాయణరెడ్డి, పుత్తా చైతన్యరెడ్డి, పుట్టా సుధాకర్ యాదవ్, నేతలు బీటెక్ రవి, భూపేశ్ రెడ్డి, చమర్తి జగన్మోహన్ రాజులతో పాటు ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, బొబ్బిలి రాయుడు, ఎస్ వి రమణ, నామాల వెంకటయ్య, మీనిగ వెంకటరమణ, మామిళ్ల శ్రీహరి, బొడ్డే వెంకటరమణ, సుంకేసుల భాష, పత్తి సుబ్బరాయుడు, శివారెడ్డి, చర్లోపల్లి హరి, నల్లగొండ సుబ్బారెడ్డి, గెడ్డం నాగేశ్వర్ రెడ్డి, గజ్జల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు రాజంపేట టిడిపి ఇన్చార్జిగా తొలిసారి ఒంటిమిట్ట రామాలయానికి జగన్‌మోహన్ రాజు



ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్ ఆగస్టు 21:
తెలుగుదేశం పార్టీ రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జిగా ఇటీవలే నియమితులైన చమర్తి జగన్‌మోహన్ రాజు తొలిసారిగా ఆ హోదాలో రేపు ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి దేవస్థానాన్ని దర్శించుకోనున్నారు. ఉదయం 9.30 గంటలకు ఆయన రామాలయంలో స్వామివారి ఆశీస్సులు పొందనున్నారు.

ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు ఐక్యతను ప్రదర్శిస్తూ పెద్ద ఎత్తున పాల్గొనాలని టిడిపి మండల నాయకత్వం పిలుపునిచ్చింది. మండల అధ్యక్షుడు గజ్జల నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి బొబ్బిలి రాయుడు సంయుక్తంగా విడుదల చేసిన ప్రకటనలో ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు సమూహాలుగా, పసుపు జెండాలతో, నినాదాలతో రామాలయ ప్రాంగణానికి చేరుకోవాలని కోరారు.

"నాయకుడి ఆహ్వానం – కార్యకర్తల గౌరవం, మన శక్తి – మన ఐక్యత" అన్న నినాదాలతో స్వాగత వాతావరణాన్ని అలరించాలన్నారు. రేపు ఉదయం 9 గంటలకల్లా రామాలయానికి చేరుకొని ఘన స్వాగతం పలికితే పార్టీ బలం, ప్రజాదరణ ఎంత ఉందో అద్దం పడుతుందని పేర్కొన్నారు. ఇన్చార్జిగా నియమితులైన తర్వాత జగన్‌మోహన్ రాజు తొలిసారి నియోజకవర్గంలో రామాలయానికి రావడం విశేషం.

# పోచమ్మ గుడికి ఆర్థిక సాయం అందజేసిన తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఆగస్టు 21:
తర్నికల్ గ్రామంలో Sc మాదిగ పోచమ్మ గుడి కోసం తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ గోలీ శ్రీనివాస్ రెడ్డి గారిని కల్వడం జరిగింది.గుడి కోసం గోలీ శ్రీనివాస్ రెడ్డి గారు ఆర్థిక సహాయం 15000/-వేల రూపాయలు చెయ్యడం జరిగింది.తర్నికల్ BRS సీనియర్ నాయకులు మాజీ కోప్షన్ MD రుక్మద్దిన్,వర్కాల దేవయ్య ,మాజీ ఎంపిటిసి గోరటి శ్రీనివాసులు, సీనియర్ మండలం నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, పేరా కృష్ణ, పూడూరు లక్ష్మణ్ గ్రామస్తులు వర్కలా సురేష్ తదితరులు పాల్గొన్నారు



# వివాహ వేడుకలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



కల్వకుర్తి జనసముద్రం న్యూస్ ఆగస్టు 21
నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల కేంద్రంలో KLR ఫంక్షన్ హాల్లో మండల కేంద్రం చెందిన హోటల్ యాదగిరి గారి కూతురు వివాహ వేడుకల్లో పాల్గొన్న కల్వకుర్తి మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ గారు నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ ఎంపీపీ పుట్టరామ్ రెడ్డి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సత్యం మాజీ ఉప సర్పంచ్ జంగిలి నిరంజన్ ఆమనగల్ మున్సిపాలి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పత్య నాయక్ యూత్ వింగ్ అధ్యక్షులు జంగిలి యాదగిరి నాయకులు పోలే అశోక్, జోగయ్య, జంగిలి ప్రసాద్ శేఖర్ ఈదులపల్లి శ్రీనివాసులు రఘు జగన్ శ్రీనివాసులు ప్రవీణ్ ప్రభాకర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్మికుల నివాస ప్రాంతాల్లో ఉన్న సమస్యలు పట్టించుకోని ప్రభుత్వాలు -దాసరి పాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు





యాదాద్రి భువనగిరి జిల్లా
(ఆగస్టు.21)జనసముద్రం న్యూస్ భువనగిరి:
ఇతర రాష్ట్రాల నుండి వచ్చి పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికుల నివాస ప్రాంతాల్లో ఉన్న సమస్యలు పట్టించుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా ఉన్నదని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు.గురువారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరి పట్టణ పరిధిలో ఉన్న పారిశ్రామిక కేంద్రంలో నివాసం ఉంటున్న కార్మికుల సమస్యలు సర్వే చేయడం జరిగింది.ఈ సందర్భంగా దాసరి పాండు మాట్లాడుతూ ప్రభుత్వాలు ఉపాధి కోసం ఇతర రాష్ట్రాల నుండి వచ్చి ఇక్కడే పరిశ్రమల పరిధిలో నివాసం ఉంటున్న కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, పనిచేస్తున్న పరిశ్రమంలో కనీస వేతనాలు చెల్లించడం లేదని,కార్మిక చట్టాలు అమలు చేయడం లేదని,సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని, ఇష్టానుసారంగాపనిచేయించుకుంటున్నారని, ఎలాంటి సెలవులు సౌకర్యాలు లేదని స్త్రీలకు కూడా ఎలాంటి సౌకర్యాలు లేవని,నివాస ప్రాంతాల్లో కనీసము బాత్రూంలో సౌకర్యం వాటర్ సౌకర్యం కూడా లేదని,రాత్రి సమయంలో లైటింగ్స్ కూడా లేక పాములు వస్తున్నాయని,కుటుంబ జీవనం కోసం కార్మికులుబీహార్,ఉత్తరప్రదేశ్,మహారాష్ట్ర,బెంగాల్,ఒరిస్సా,చత్తీస్గడ్ లాంటి రాష్ట్రాల నుండి వందలాదిమంది కార్మికులు ఇక్కడ నివసిస్తున్నారని ,ప్రభుత్వాలు ఇలాంటి కార్మికుల నివాస ప్రాంతాల్లో ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని,లేని యెడల కార్మికులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ,నాయకులు రజ్వీర్,లోకేష్,పుణ్య,పర్వీన్,కోటేష్, దివ్య,ఖురాన్,యుగేందర్,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ బ్యాడ్జింగ్ వేడుక



జనసముద్రంన్యూస్ జ్ఞానపురం, విశాఖపట్నం ,ఆగస్టు21
విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల (ఎ) లోని వృక్షశాస్త్ర విభాగం గ్రీన్ గ్లోబ్ నేచర్ క్లబ్ ఈరోజు క్లబ్ యొక్క విద్యార్థి కార్యాలయ సభ్యులకు బ్యాడ్జింగ్ వేడుకను నిర్వహించింది.

ఈ సందర్భంగా క్లబ్ కన్వీనర్ వృక్షశాస్త్ర విభాగం హెచ్ఓడి, డాక్టర్ కె. మాణిక్య కుమారి విద్యార్థులతో మాట్లాడుతూ కాలుష్య నియంత్రణ, మొక్కలు నాటడం, నీటి సంరక్షణ, ప్లాస్టిక్ వ్యతిరేక ప్రచారాలు వంటి పర్యావరణ సమస్యలను పరిష్కరించే కార్యక్రమాలను చేపట్టాలని ఆమె విద్యార్థులను ప్రోత్సహించారు. ప్రకృతిని మరియు దాని వనరులను సంరక్షించడానికి సాధారణ ప్రజలలో పర్యావరణ అవగాహన కల్పించడానికి కళాశాల చుట్టూ ఉన్న సమీప కమ్యూనిటీలో పర్యావరణ విస్తరణ కార్యక్రమాలను నిర్వహించాలని కూడా ఆమె వారికి చెప్పారు. తరువాత క్లబ్ అధ్యక్షురాలు ఎ. సంజన, ఉపాధ్యక్షురాలు – ఎం. రాధిక, కార్యదర్శి కె. లక్ష్మీ కీర్తన, కోశాధికారి – వి. డింపుల్, జాయింట్ కోశాధికారి – ఆర్. రేణుక వర్షిణి, ఎడిటర్ – ఎ. మేఘన మరియు వాల్ జర్నల్ ఇన్‌ఛార్జ్ – వి. శ్రావణి మరియు లహరిలకు బ్యాడ్జిలను అందజేశారు. పర్యావరణ పరిరక్షణకు పర్యావరణ అనుకూల కార్యక్రమాలు చేపట్టినందుకు క్లబ్ సభ్యులను ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ షైజీ పి.డి. అభినందించారు. ఫ్యాకల్టీ డాక్టర్ సిస్టర్ హేమ, డాక్టర్ ఎన్. నాగరాజు, డాక్టర్ ఎం. పద్మ సుందరి మరియు క్లబ్‌లోని ఇతర విద్యార్థి సభ్యులు హాజరయ్యారు.

# ఉప రాష్ట్రపతి ఎన్నికలలో జస్టిస్ బ్రాలకృష్ణ సుదర్శన్ రెడ్డి కి మద్దతు ఇవ్వమని ఎంపీలకు విజ్ఞప్తి





మేడ్చల్ జిల్లా, జనసముద్రం న్యూస్ ఆగస్టు 21
మన భారతదేశ ఉప రాష్ట్రపతి ఎన్నికల సందర్భంలో, రాంగారెడ్డి జిల్లా వాసి, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ శ్రీ బాలకృష్ణ సుదర్శన్ రెడ్డి గారు ఉప రాష్ట్రపతి పదవికి పోటీ చేస్తున్నారు. ఆయన సుప్రీం కోర్టులో న్యాయవాది, న్యాయమూర్తిగా విశేష సేవలు అందించడమే కాకుండా, తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్ కోసం ఏర్పాటు చేసిన కమిటీలో కూడా సామాజిక న్యాయం కోసం కృషి చేశారు.

సామాజికంగా వెనుకబడిన వర్గాల పట్ల కరుణతో, న్యాయం కోసం కృషి చేసిన సుదర్శన్ రెడ్డి గారిని ఇండియా విపక్షాలు మరియు బీజేపీ మిత్రపక్షాలు కూడా ఎన్నుకోవాలని నేను మనవి చేస్తున్నాను.

బీజేపీ ప్రభుత్వం మనుగడ సాధించడంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి మద్దతు కీలకం అయ్యింది. కాంగ్రెస్ ఐ పార్టీ వల్లే ఆయనకు రాజకీయ జీవితం లభించిందని, అలాగే ఆయనకు మంత్రి పదవీ కూడా లభించిందని అందరికీ తెలిసిందే. కాబట్టి, ఇప్పుడు సుదర్శన్ రెడ్డి గారిని గెలిపించే బాధ్యతను చంద్రబాబు నాయుడు గారు స్వీకరించాలి అని కోరుతున్నాను.

2018లో తెలంగాణలో కాంగ్రెస్ ఐ పార్టీ – టీడీపీ పొత్తుతో ఎన్నికల్లో పోటీ చేసింది. 2023లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి టీడీపీ తెలంగాణలో పోటీ చేయకుండా సహకరించింది. ఈ సహకారానికి గుర్తుగా, అలాగే తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వాన్ని బలపరచడానికి, ఉప రాష్ట్రపతి ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ బాలకృష్ణ సుదర్శన్ రెడ్డి గారికి మద్దతు ఇవ్వాలి అని మర్యాదపూర్వకంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

కాంగ్రెస్ ఐ పార్టీ ఈ దేశానికి ఎంతో అభివృద్ధి చేసింది. బీజేపీ పరిపాలనతో పోలిస్తే కాంగ్రెస్ పాలన వల్లే దేశం బాగుంటుందని నమ్ముతున్నాను. కాబట్టి, ఈ ఎన్నికలో కాంగ్రెస్ ఐ పార్టీ అభ్యర్థి విజయవంతం కావడానికి మీరు కృషి కృషి చేయాలని కొలిపాక శ్రీనివాస్ కాంగ్రెస్ ఐ పార్టీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నారు

# పందలపాక హైస్కూల్లో ఇంట్రమురల్ క్రీడలు ప్రారంభం

జనసముద్రంన్యూస్:బిక్కవోలు,ఆగస్ట్:21:
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 2025 –26 సంవత్సరానికి ప్రారంభ ఇంట్రా మోరల్ క్రీడ పోటీలు పాఠశాల వ్యాయమదర్శకులు ద్వారంపూడి యువ రాజారెడ్డి పర్యవేక్షణలో ప్రారంభించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిర్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు.

ఈక్రీడా పోటీల ప్రారంభం ముఖ్యఅతిథిగా పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోనాల సత్తిరాజు పాల్గొని బాలుర కబడ్డీ క్రీడలు టాస్ వేసి ప్రారంభించారు,ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పాఠశాల ప్రారంభ సమయంలో విద్యార్థులను హౌస్ లు గా విభజించి గ్రూపుల మధ్య ఇంట్రా మోరల్ క్రీడలు కబడి వాలీబాల్ కోకో చెస్ అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించి విజేతలకుబహుమతులుఅందజేయడంజరుగుతుందని ఈక్రీడలువిద్యార్థులలోక్రీడాస్ఫూర్తినిపెంపొందించడానికి మానసిక ఉల్లాసాన్ని కలగజేయడానికి ఈ క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని శ్రీనివాసరెడ్డి తెలిపారు ఆగస్టు 29 క్రీడా దినోత్సవం రోజున ఇంట్రామోరల్స్ విజేతలకు బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు

కార్యక్రమంలో ఉపాధ్యాయ ప్రతినిధి కర్రి వీర్రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు



పాల్గొన్నారు

# ఉచిత పశువైద్య శిబిరం



జనసముద్రంన్యూస్:బిక్కవోలు,ఆగస్ట్:21:
తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బిక్కవోలు గ్రామం నందు పశువైద్యశాల ఆవరణంలో ఎంపీపీ తేతల సుమ మరియు కూటమినాయకులు ఉచిత పసుపు వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ శిబిరంలో 55 పశువులకు గర్భకోశ వ్యాధి చికిత్సలు, గర్భ నిర్ధారణ మరియు ఇతర వ్యాధులకు చికిత్స చేశారు, ఇక్కడికి విచ్చేసిన రైతులందరికీ ఖనిజ లవణ మిశ్రమాన్ని అందించారు, ఈ శిబిరంలో అధునాతనంగా వచ్చిన ఆల్ట్రా సోనో గ్రఫీ పరికరంతో చూడి నిర్ధారణ ప్రధాన ఆకర్షణగా నిలిచింది ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,పివి శివప్రసాద్ చౌదరి, పి శ్రీనివాస్ రెడ్డి, జీ త్రిమూర్తులు , ఒ వి కృష్ణ,రాష్ట్ర పశు సంవర్ధక శిక్షణా కేంద్రం జాయిన్ డాక్టర్ వై వెంకటేష్ ,డిప్యూటీ డాక్టర్ టి పి మనోజ్ కుమార్, మండపేట పశు వైద్యులు,రాజమండ్రి డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ మక్కెన వెంకటేశ్వరరావు, అనపర్తి సహాయసంచకులు డాక్టర్ వై శ్రీనివాస్ రావు, బిక్కవోలు పశు వైద్యులు డాక్టర్ తిరుమలరావు, మండపేట పశు వైద్యులు మరియు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు..

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
Telugu Daily
RNI APTEL : 16151
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

## ఘనంగా ప్రారంభమైన పెనమలూరు ప్రెస్ క్లబ్

జనసముద్రం న్యూస్, పెనమలూరు నియోజకవర్గం, కృష్ణా:
కృష్ణా జిల్లా పెనమలూరు నియోజకవర్గం లో ప్రెస్ క్లబ్ ను గురువారం పార్టీ లకు అతీతంగా రాజకీయ నాయకులు, పోలీస్ శాఖ మరియు సీనియర్ రిపోర్టర్ ల సమక్షంలో లాంఛనంగా ప్రారంభించారు.. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గం ఎమ్మెల్యే బోడె ప్రసాద్ హాజరై నియోజకవర్గ విలేఖర్లకు శు భాకాంక్షలు తెలియచేసారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ " ప్రజల సమస్య పట్ల స్పందిస్తూ, ఎల్లప్పుడూ ప్రజలు మరియు ప్రభుత్వానికి మధ్య వారధుల్లాగా నిలబడే జర్నలిస్టులు నియోజకవర్గంలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం సంతోషకరమని హర్షం వ్యక్తం చేశారు.ఈ క్రమంలో నూతన కమిటీలో భాగమైన అధ్యక్షుడు కనకవల్లి దిలీప్ కుమార్, ఉపాధ్యక్షులు లంకా తారక సత్య వర ప్రసాద్ మరియుకమిటీసభ్యులకుప్రత్యేకఅభినందనలు తెలిపారు.



కార్యక్రమానికి పోలీస్ శాఖా, రెవెన్యూ శాఖ, కూటమి నాయకులు మరియు నియోజకవర్గం వైసీపీ ంసమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి పాల్గొని ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసి విలేఖర్లకు శు భాకాంక్షలు తెలియచేసారు.అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కమిటీ అధ్యక్షుడు కనకవల్లి దిలీప్ కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న అనాధరైజు లేఔట్‌లు



(రాజుపాలెం)( జనసముద్రం న్యూస్ )
కూటమి ప్రభుత్వం ఏర్పాటు అనాధికార లేఔట్లు పుట్టగొడుగుల వెలుస్తున్నాయి.. చర్యలు చేపట్టాల్సిన అధికారులే చర్యలు చేపట్టకుండా తెలిసి తెలియనట్లు వ్యవహరించడం ఘమనార్హం . అమరావతి రాజధాని అవడంతో భూములకు రెక్కలు రావడంతో పలనాడు జిల్లా రాజుపాలెం మండలంలోని నేషనల్ హైవే ప్రక్కనున్నటువంటి భూములు రెవిన్యూ భూముల సైతం ఆక్రమించి లేఅవుట్లు నిర్వహిస్తున్నట్లుగా. పంచాయతీ అధికారులు రెవిన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం ఆంతర్యం ఏమిటి అని ప్రజలు ప్రజలకు ఏది రెవెన్యూను ఏది పట్టా భూమి అర్థం కాక మండలంలో చర్చలు మొదలయ్యాయి.. పర్యవేక్షించాల్సిన పంచాయతీ రెవిన్యూ అధికారులు తెలుసుకోవడం తెలియకుండా ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారు జిల్లా ఉన్నతాధికారులు స్పందించి అక్రమ లేఔట్ వెంచర్స్ నిర్వహిస్తున్న వారిపై చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు

ఈ విషయంపై రాజుపాలెం పంచాయతీ కార్యదర్శి వివరణ కోరగా ఎటువంటి లేఔట్లకు పర్మిషన్ లేదని ఆయన తెలిపారు.

## మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని రక్షిద్దాం
## స్వర్ణాంధ్ర సాధిద్దాం:: డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆయుష్ వైద్య అధికారి



జనసముద్రం న్యూస్ ( రాజుపాలెం ):
మండలం కోటనెమ లిపురి లోని ప్రభుత్వ ఆయుష్ వైద్యశాల నందు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పురస్కరించుకొని స్వచ్ఛత దినోత్సవం సందర్భంగా డాక్టర్ ఆర్ శ్రీనివాస్ ఆయుష్ వైద్య అధికారి మాట్లాడుతూ చేయి చేయి కలుపుదాం మొక్కలు నాదదాం పర్యావరణాన్ని రక్షిద్దాం స్వచ్ఛ కోట నెమలిపురి గ్రామాన్ని నిర్మిద్దాం, మంచి ఆలోచనలు, ఆరోగ్యవంతమైన శరీరం, స్వచ్ఛమైన వాతావరణం గ్రామంలో మండలంలో ఉన్నప్పుడు స్వర్ణాంధ్రప్రదేశ్ సాధించడం సాధ్యం అని అన్నారు మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశు భ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ సందర్భంగా వైద్యశాల నందు ఔషధ మొక్కలను నాటడం జరిగింది మరియు అందరి చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిబ్బంది లక్ష్మీనారాయణ వెంకటరమణ నరసింహారావు గ్రామ పెద్దలు బాల్ రెడ్డి కోటేశ్వరరావు రత్న భారతి మొదలగువారు పాల్గొన్నారు

## గ్రామ దేవత పూజారులు అవగాహన శిక్షణతరగతులు
## ప్రకటన తెలిపిన శ్రీ మాతంగి దేవి అమ్మవారు మహాపీఠం



లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగస్టు 21
లక్కిరెడ్డిపల్లి గండి రోడ్డు దేవర చెరువు శ్రీ మాతంగ పీఠం స్థలం నందు అవగాహన తరగతులు
28 .08.2025 తేదీన గురువారం సమయం ఉ: 9 :00 గంటల నుండి ప్రారంభం జరుగుతుంది.
గ్రామ దేవత పూజారి కుటుంబ సభ్యులందరూ శుభాశీస్సులు గ్రామంలో అభివృద్ధికి కుటుంబ మరియు పశువు సంపదలకు సకల సంపదలకు గ్రామ దేవత అనుగ్రహం ఉండాలని అనేది పెద్దల మాట ప్రతి గ్రామలో ఒక గ్రామ దేవత గుడికి పీఠం ద్వారా ప్రతినెల ధూప, దీప, నైవేద్యాలు, కావలసిన పూజా సామాగ్రి శ్రీ మాతంగి మహాపీఠం ఉచితంగా అందజేస్తారని తెలియజేశారు. లక్కిరెడ్డిపల్లి మండల వాసులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోండి. అలాగే ప్రతి గ్రామంలో ప్రతి గ్రామ దేవత గుడిలో దీపం వెలుగుతూ ఉండాలని శ్రీ మాతంగి దేవి అమ్మవారు అనుగ్రహం అందరికీ ఉండాలని కోరుకుంటున్నాము.
గ్రామ దేవత నిత్య పూజ చేయడం వలన గ్రామానికి సకల శుభాలు గ్రామ వాసులకు ఆరోగ్యం ఐశ్వర్య వృద్ధి , గ్రామదేవత పూజా తిథి విధానాలు, సహాయ సహకారమైన విధానాలు అందించడం జరుగుతుంది.
శ్రీ మాతంగ మహాపీఠం గురువు శ్రీ మతంగా నందగిరి స్వామివారు పెద్ద సంకల్పం చేయడమైనది.
కావున గ్రామ దేవత పూజారులందరూ ఈ అవగాహన తరగతులకు హాజరు కాగలరని కోరడమైనది.
సంప్రదించిన వారు శ్రీ మాతంగి మహాపీఠం లక్కిరెడ్డిపల్లి దేవర చెరువు చరవాణి: 83418 28893

## మహాసభలకు పారిశుధ్య కార్మికులు అందరూ హాజరవ్వాలి



జనసముద్రం న్యూస్,గోపాలపట్నం,విశాఖపట్నం,ఆగస్టు21:
జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ గాజువాక 64,65, వ వార్డుల పారిశుధ్యం కార్మికుల జనరల్ బాడీ సమావేశం నిర్వహించిన గొలగాని అప్పారావు జోన్ బాధ్యులు మాట్లాడుతూ, విశాఖ జిల్లా మున్సిపల్ 11వ మహాసభలు ఈనెల 25,26 తేదీల్లో GVMC జోన్8 గోపాలపట్నంలో జరుగుతున్నాయి. 25వ తేదీ (సోమవారం) మధ్యాహ్నం 2 గంటలకు గోపాలపట్నం నూకాలమ్మ గుడి దగ్గర నుండి పెట్రోల్ బంక్ వరకు భారీ ర్యాలీ ఉంది. అనంతరం బహిరంగ సభ ఉంది. ఈ ర్యాలీ కార్యక్రమానికి జీవీఎంసీ లోనున్న పారిశుద్ధ్యం, నీటిసరఫరా,యు.జి.డి వెటర్నరీ, పార్కులు, మలేరియా, క్లాప్ డ్రైవర్స్, లోడర్స్,హౌస్ కీపింగ్ ప్రజాపతినిధులు ద్వారా జాయిన్ అయిన కార్మికులు, బదిలీ కార్మికులు, ECO వెహికల్స్ డ్రైవర్స్,వేలాదిగా ఈ ర్యాలీలో పాల్గొని ర్యాలీని,బహిరంగ సభను, విజయవంతం చెయ్యాలని అన్నారు. మీనాక్షి, కుమారి, మంగ చిన్నమ్మలు నక్క నాగరాజు, అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు



## మదనపల్లి కి చేరిన హంద్రీ నివా జలాలు

జనసముద్రం న్యూస్, మదనపల్లి, ఆగష్టు 21:
ఎగువ రాష్ట్రలలో కురిసిన వర్షాలకు కృష్ణా నది కు వరద చేరిన విషయం తెలిసిందే. ఆ నీటిని పుంపు చేసి హంద్రీ నివా కాలువ ద్వారా మదనపల్లి కి ఈరోజు ఉదయం 11 గంటలకు చేరాయి. ఈ నెల 30తేదీ కి కుప్పం కు చేరవచ్చు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం.

- తమ ఆర్టిఐ కమిటీ పదవులకు అంకిత భావంతో పనిచేస్తాం.
- సమాచార హక్కు చట్టం ప్రజా కరదీపిక నూతన కమిటీ ఎన్నిక

.కుందుర్పి, ఆగస్టు 21, జనసముద్రం న్యూస్:
ప్రజాహిత సమస్యల పరిష్కారానికి కోసం కృషి చేస్తామని, తమ ఆర్టిఐ కమిటీలో పొందిన తమ పదవులకు విధినిర్వహణలో కమిటీ సభ్యులు తమ తమ పదవులకు అంకితభావంతో పనిచేసేలా న్యాయం చేస్తామని వారు గురువారం వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన కుందుర్పిలో ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సమాచార హక్కు ప్రజా కరదీపిక కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
ఈ క్రమంలోనే నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు, కదరంపల్లి ,బి,గోపాల్ ఆధ్వర్యంలో మండల నూతన కమిటీని ఓ గృహంలో ఎన్నుకోవడం జరిగింది. ఆకమిటీ గౌరవాధ్యక్షులుగా కదరంపల్లి గోపాల్,మండల కార్యదర్శిగా , లేపాక్షి, హనుమంత రాయుడు,మ.సహాయ కార్యదర్శులుగా, రాజకుమార్ ,తిమ్మప్ప, మిగిలిన 20 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.
తమపైన నమ్మకంను వుంచి పదవిని కట్టి పెట్టినందుకు ఆచరణలో వమ్ము చేయకుండా చిత్తశు ద్ధితో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం



మని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సిపిఐ ఎంపీపీ,పి, గిరిజ, హరిదాసులు, వై, గోపాల్, కే, శివ లింగప్ప,దాసన్న,మధు,రాజ్ కుమార్, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## "డ్రగ్స్ రహిత సమాజం కోసం ఒంటిమిట్ట జెడ్ పి హెచ్ స్కూల్ లో ఈగల్ అవగాహన కార్యక్రమం

ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఆగస్టు 21:
డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ క్రియాశీలక పాత్ర పోషించాలి
గంజాయి, డ్రగ్స్ సంబంధిత మాదక ద్రవ్యల సమాచారాన్ని ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియచేయండి.. గోప్యంగా ఉంచుతాం
కడప జిల్లా, ఒంటి మిట్ట గ్రామము జెడ్ పి హెచ్ స్కూల్ యందు 'నషాముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా,'ఈగల్' సిబ్బంది మరియు నార్కోటిక్ సెల్ వారి ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం
డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని ఈగల్ అధికారులు పేర్కొన్నారు. గురువారం 'ఈగల్' ( ఎలైట్ యాంటి నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్ఫోర్స్మెంట్) ఆధ్వర్యంలో కడప జిల్లా ఒంటిమెట్ట గ్రామము యందు గల జెడ్ పి హెచ్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం గంజాయి, ఇతర



డ్రగ్స్ కట్టడి చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఈగల్ పేరుతోటాస్క్ఫోర్స్ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎన్.డి.పి.ఎస్ చట్టాలు, ఎన్.డి.పి.ఎస్ చట్టంలోని కఠిన శిక్షలు వివరించారు.
ఇంటి సమీపంలో, లేదా పాఠ శాల సమీప ప్రాంతాల్లో ఎక్కడైనా డ్రగ్స్ దుర్వినియోగం లేదా గంజాయి విక్రయాలపై సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు అందించాలని సూచించారు.



కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు, అధ్యాపకులు మాదక ద్రవ్యాల నివారణలో భాగస్వాములవుతామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం లో పాఠ శాల ఇంచార్జి హెడ్ మాస్టర్ రమా నిరంజనమ్మ, పాఠశాల ఈగల్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యులు, నార్కోటిక్ సెల్ నుండి మల్లయ్య , ఈగల్ టీం నుండి అయూబ్ ఖాన్ మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది

## దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో
## ఉత్తమ తహశీల్దార్ అవార్డు గ్రహీత బందెల కిరణ్ కుమార్ కు ఘన సన్మానం

జనసముద్రంన్యూస్, ఆగష్టు 21, మాచర్ల:
2025 ఆగష్టు 15వ తేదీన పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో జరిగిన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ తహశీల్దార్ అవార్డు పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు చేతుల మీదుగా అందుకున్న మాచర్ల తహశీల్దార్ బందెల కిరణ్ కుమార్ ను గురువారం
దళిత బహుజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మాచర్ల తహశీల్దార్ ఆఫీస్ నందు శాలువాలతో ఘనంగా సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు,
రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ మాచర్ల తహశీల్దార్ బందెల కిరణ్ కుమార్ కు ఉత్తమ తహశీల్దార్ గా అవార్డు రావడం గర్వంగా ఉందని, మాచర్ల తహశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన అతికొద్ది కాలంలోనే మాచర్ల మండల ప్రజల మన్ననలు పొందినటువంటి వ్యక్తి కిరణ్ కుమార్ అని, ఆయన వివిధ సమస్యలు పై తహశీల్దార్



ఆఫీసుకు వస్తున్నటువంటి అర్జీదారులను, ప్రజలను ఆప్యాయతగా పలకరిస్తూ
సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మంచి మనసున్న తహశీల్దార్ కిరణ్ కుమార్ అని, భవిష్యత్తులో మరెన్నో అవార్డులు తీసుకోవాలని, ఉన్నత పదవులు చేపట్టాలని, భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరారు. దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి మాట్లాడుతూ మాచర్ల తహశీల్దార్ బందెల కిరణ్ కుమార్ కు అవార్డు రావడం పట్ల అభినందనలు



తెలియజేశారు. ఇలాంటి మంచి తహశీల్దార్ మాచర్ల మండలానికి రావడం మండల ప్రజలంతా గర్వించదగ్గ విషయం అన్నారు. తహశీల్దార్ కిరణ్ కుమార్ కు అభినందనలు తెలియజేసిన వారిలో శ్రీ వీరబ్రహ్మేంద్ర జాతీయ ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు, దళిత సీనియర్ నాయకులు పొన్నాల ప్రవీణ్ కుమార్, నాగేండ్ల కాటయ్య,జై భీమ్ రాష్ట్ర అధ్యక్షులు పట్టా ప్రభుదాస్, వికలాంగుల సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు షేక్ నాగూల్ మీరా తదితరులు ఉన్నారు.

## లక్కిరెడ్డిపల్లి మానవతా శాఖ ఆధ్వర్యంలో ప్రపంచశాంతికై మానవతా సేవా సంస్థ శాంతి ర్యాలీ

లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్21:
ప్రపంచశాంతి కోసం మానవతా స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ గురువారం ఉదయం 09.45 గంటలకు ప్రారంభమైనది. ఈ శాంతి ర్యాలీని ఏ ఎస్ ఐ గోపి నాయక్ మరియు కేంద్ర కమిటీ సభ్యులు ఎన్ సహదేవరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. ఈ శాంతి ర్యాలీ నలంద హై స్కూల్ మరియు వెంకటేశ్వర జూనియర్ కళాశాల విద్యార్థులతో ప్రారంభమై మిస్బా చర్చి మీదుగా వెళుతూ డిసిసి బ్యాంకు సమీపంలో మనీషా హైస్కూల్ విద్యార్థులతో కలిసి మూడు రోడ్ల కూడలి వద్దా గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థులను కలుపుకొని కూడలిలో మానవహారం ఏర్పాటు చేయడమైనది.
మూడు రోడ్ల కూడలిలో చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ మానవతా విలువలు మరియు మానవత చేసే కార్యక్రమాలపై తెలియజేశారు.
తర్వాత కేంద్ర కమిటీ సభ్యులు యన్.సహదేవ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ శాంతి కై మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 130 మండలాలలో 17వ తేదీ నుండి 22వ తేదీ వరకు శాంతి ర్యాలీలు ఏర్పాటు చేయడమైనది. అందులో భాగంగానే ఈరోజు లక్కిరెడ్డిపల్లి గ్రామంలో చేపట్టడమైనది. మానవతా ద్వారా శాంతి రథము బాడీ ఫ్రీజర్లు ఉచితంగా ఇవ్వబడుతున్నవి అని తెలియజేశారు. తరువాత ఎంఈఓ చక్రే నాయక్



మానవతా సంస్థ చాలా గొప్పదని కొనియాడారు. తర్వాత ఉపాధ్యక్షుడు పక్కిరయ్య మానవతా స్లోగన్లు ( ప్రపంచ శాంతి వర్ధిల్లాలి, మానవతా వర్ధిల్లాలి, చెట్లు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుదాం,విద్యార్థుల చేత పలికించారు. తర్వాత శాంతి ర్యాలీ ప్రారంభమై ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణంలో ఎమ్మార్వో క్రాంతి కుమార్ మాట్లాడుతూ మానవత ఎంతో ఉన్నత విలువలు కలిగినది, ప్రతి ఒక్క పేదవారి కన్నీటి బొట్టును తుడవటానికి ఉపయోగపడుతుందని కొనియాడారు. శాంతి ర్యాలీలో పాఠశాలలు మరియు కళాశాల నుండి 500 మంది విద్యార్థిని, విద్యార్థులు మరియు కళాశాల ప్రిన్సిపల్ లెక్చరర్స్ ఉపాధ్యాయులు మానవతా సభ్యులు కలిసి నిర్వహించారు.




కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా
ఏ ఎస్ ఐ గోపి నాయక్, కేంద్ర కమిటీ సభ్యులు యన్.సహదేవ రెడ్డి పాల్గొన్నారు. అలాగే ప్రిన్సిపాల్ వి రామ్మోహన్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ షఫీ నాయక్. చైర్మన్ బాల సుబ్రహ్మణ్యం, కో చైర్మన్ శివ శంకర్ రెడ్డి, కన్వీనర్ ఆరె.శివయ్య, ఉపాధ్యక్షులు కే.పకీరయ్య, సెక్రటరీ వీర నాగిరెడ్డి, కోశాధికారి రవిశంకర్, డైరెక్టర్స్, చైతన్య రెడ్డి, రాముడు, ఈసీ అవేర్నెస్ బోనాల ధనుంజయ, ఈసీ ఎమర్జెన్సీ పసుపులేటి ఆంజనేయులు, జాయింట్ సెక్రెటరీ ఓబులేసు, మానవతా సభ్యులు వేల్పుల వెంకటేశ్వర్లు, గంటా వెంకట కృష్ణయ్య మానవతా ఆత్మీయబంధువులుఅందరూపాల్గొనికార్యక్రమమును విజయవంతం చేసినారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కుక్కమూడి ప్రసాద్, పేరుపోగు జార్జ్

జనసముద్రంన్యూస్, మాచర్ల, ఆగష్టు 21
పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కళ్యాణమండపం లో జరిగిన మాచర్ల పట్టణానికి చెందిన పులిమెల వారి పెండ్లి కార్యక్రమంలో పాల్గొని వధూవరులైన పులిమెల మాణిక్యం వెడ్స్ కవిత లను దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్, దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి ఆశీర్వదించారు.



# గణేష్ విగ్రహాలకు ఏర్పాటు కి ముందుస్తు అనుమతులు తప్పనిసరి : సీఐ టీ.వి. శ్రీనివాసరావు



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, కారంపూడి, ఆగష్టు 21

ఈ నెల 27 న వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద ఏర్పాటు చేసే వినాయక విగ్రహాలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని కారంపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ) టీ.వి. శ్రీనివాసరావు తెలిపారు. కారంపూడి సర్కిల్ సీఐ కార్యాలయంలో అయన విలేకరులతో మాట్లాడుతూ కారంపూడి సర్కిల్ పరిధిలోని కారంపూడి, దుర్గి, రెంటచింతల మండల పరిధిలో ఏర్పాటు చేయనున్న వినాయక విగ్రహాల మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు విద్యుత్, పంచాయితీ,అగ్నిమాపక శాఖల అనుమతి తప్పసరిగా తీసుకోవాలన్నారు. వినాయక మండపాలు,నిమజ్జన ఊరేగింపులో డీజేలకు అనుమతి లేదన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరూతప్పనిసరిగా ఆయా ప్రభుత్వ శాఖల నుంచి అనుమతులు తీసుకోవాలని కోరారు. విగ్రహం ఏర్పాటుకు పర్మీషన్ కు మీ-సేవ ద్వారా లేదా పోలీస్ స్టేషన్ లో తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వాసు, ఇతర పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విమాన గోపుర స్వర్ణమయ పథకానికి 5లక్షల విరాళం.

జనసముద్రం న్యూస్ఆగస్టు 21
ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విమాన గోపుర స్వర్ణమయ పథకానికి భీమవరం వాస్తవ్యులు కె పెద్దిరాజు 5,00,000/- రూపాయలు విరాళం ఐ సి ఐ బ్యాంకు చెక్కు రూపేణా ద్వారా గురువారం నాడు శ్రీ స్వామివారి దేవస్థానం ఏఈఓ నటరాజ్ కి అందజేశారు. అనంతరం దేవస్థానం పండితులు దాతల పేర్లు పై ప్రత్యేక పూజలు జరిపితీర్థ ప్రసాదాలతో పాటు ఆశీర్వచనం అందించారు.

# మంత్రి మండిపల్లి తో కలసి లక్కిరెడ్డి పల్లి వైసీపీ నాయకులు టిడిపి తీర్థం పుచ్చుకోనున్నారు





లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఆగస్టు 21:

రాష్ట్ర రవాణా యోజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ని కలసి విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు సమక్షంలో కండువాలు కప్పుకొని టిడిపి తీర్థం పుచ్చుకోనున్న లక్కిరెడ్డి పల్లె మండల వైసిపి నాయకులు వీరందరూ టిడిపిలో చేరడంతో లక్కిరెడ్డి పల్లె మండల టిడిపి బలంగా మారింది టిడిపిలో చేరిన వైసిపి నాయకులు మాజీ ఎంపీపీ ఉమాపతి రెడ్డి ఎంపీటీసీ సింగిల్ విండో మాజీ అధ్యక్షులు పోలిరెడ్డి సుబ్బారెడ్డి రాజేంద్రనాథ్ రెడ్డి మాజీ ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ వైస్ చైర్మన్ విజయభాస్కర్ బీసీ నాయకుడు వాసుదేవుడు లక్కిరెడ్డిపల్లి మాజీ కోఆప్షన్ నెంబర్ అజంతుల్లా వెంకటేష్ రవి పలువురు మైనార్టీ నాయకులు

# ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం.

కొయ్యూరు జనసముద్రం న్యూస్.తేది ఆగస్టు 21



కొయ్యూరు మండలం,మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశం కొరకు ఇంటర్ లో ఉత్తీర్ణులై,ఆశక్తికలిగినవిద్యార్థినుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.కె.సుధ తెలియజేశారు.ఈ కళాశాలలో బిఏ(ఎకనామిక్స్), బీకాం(కంప్యూటర్ అప్లికేషన్స్),బీ.ఎస్సీ (ఫిజిక్స్),బీ.ఎస్సీ(జూలజీ),బీ.ఎస్సీ (మ్యాథ్స్)గ్రూప్స్ కలవు.
ఈ కళాశాల ఆవరణలో ఉచిత హాస్టల్ సదుపాయం కలదని.
కళాశాలలో అనుభవజ్ఞులైన ఉపన్యాసకుల బృందంచే బోధన చేయబడుతుందని.కావున పైన తెలిపిన గ్రూపులకు గాను ముందుగా ఓఎఎండిసి వెబ్ సైట్ నందు ఆన్లైన్లో తేది:-20-08-2025 నుండి 26-08-2025 లోగ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా ప్రిన్సిపాల్ తెలియజేశారు.

# ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ డప్పాడి వెంకటరమణ ప్రమాణస్వీకారం-హాజరైన కొయ్యూరు టీడీపీ కార్యకర్తలు



కొయ్యూరు జనసముద్రం న్యూస్.తేది ఆగస్టు 21:

అల్లూరి జిల్లా, పాడేరు నియోజక వర్గ ఇంచార్జి మరియు మాజీ ఎంఎల్ఏ గిడ్డి ఈశ్వరి ఆధ్వర్యంలో,ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ గా ఎన్నికకాబడిన డప్పాడి వెంకట రమణ ప్రమాణస్వీకరన కార్యక్రమంలో కొయ్యూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు హాజరయ్యారు.
మండలానికి చెందిన క్లస్టర్ ఇంచార్జి బోనంగి సత్యవతి, మహిళా కార్యదర్శులు గాం రమాదేవి, గర్రంగి రాజేశ్వరి, గోలి దేవి, గ్రామ కమిటీ అధ్యక్షులు బంటు లక్ష్మణ్, పాడి వెంకటేష్, గర్రంగి శిరీష, పాడి వెంకటేశ్వర్లు, సంపరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రులను కులమతాలకు అతీతంగా ఘనంగా నిర్వహించుకోవాలి: జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఆగస్టు 21



జన్నారం మండలంలోని ప్రజలు రాబోవు గణేష్ నవరాత్రు ఉత్సవాలను కుల మతాలకతీతంగా ఎలాంటి సమస్యలు లేకుండా నిర్వహించుకోవాలని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష గురువారం రోజున గణేష్ నవరాత్రిఉత్సవ అవగాహన సదస్సు లో తెలిపారు. గణేష్ మండపాలను నిర్వహించుకునేవారు ముందుగా తమకు సమాచారం అందించి నిర్వహించుకోవాలని సూచించారు మండలంలోని గ్రామాలలో నవరాత్రి జరుపుకునే గణేష్ భక్తులు ముందస్తుగా వారి వారి మండపాల పేర్లను స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచే వారి వారి గ్రామాలలో నిర్వహించుకోవాలని వారు అవగాహన సదస్సులో తెలిపారు ఈ కార్యక్రమంలో కుల మతాలకతీతంగా అన్ని కులాల వారు అన్ని మతాలవారు పాల్గొన్నారు.

# ద్వారకాతిరుమల లో అంగన్వాడీల మానవహారం నిరసన



జనసముద్రం న్యూస్ ఆగస్టు 21
ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల ప్రతినిధి.



అంగన్వాడీలకు పని భారాన్ని పెంచే ఎఫ్ ఆర్ ఎస్ యాప్ ను రద్దు చేయాలని .ఐసిడిఎస్ను నిర్వీర్యం చేసే కేంద్ర ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ద్వారకాతిరుమల మండల కమిటీ ఆధ్వర్యంలో ద్వారకాతిరుమలగ్రామంలోమానవహారం నిర్వహించి .అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా కోశాధికారి తులసి మరియు ప్రాజెక్టు కార్యదర్శి అనంతలక్ష్మి లు మాట్లాడుతూ ఎఫ్ ఆర్ ఎస్ యాప్ వలన లబ్ధిదారులకు అంగన్వాడీలకు తీవ్రంగా ఇబ్బందులు గురవుతున్నామని పనిచేయని ఫోన్లు ఇచ్చి అంగన్వాడీలను నరకయాతనకు గురి చేస్తున్నారని అన్ని యాప్లను కలిపి ఒక యాప్ చేస్తామని ఎప్పటినుండో చెబుతున్నారని దాన్ని ఒక యాప్ గా మార్చాలని పెరిగిన ధరలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం జీతాలు పెంచుతానని 42 రోజులు సమ్మె సందర్భంగా హామీ ఇచ్చిందని
ఈ ప్రభుత్వం కూడా ఎన్నికల ముందు అంగన్వాడీల జీతాలు పెంచుతామని చెప్పారని సంవత్సరం దాటిన మాట్లాడకుండా మౌనం గా ఉండడం భావ్యం కాదని అన్నారు. తక్షణమే జీతాలు పెంచాలని గ్రాటివిటీ జీవోను సవరించాలని వారు డిమాండ్ చేశారు .
ఈ ధర్నాకు సంఘీభావంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కర రావు పాల్గొని మాట్లాడారు. అంగన్వాడీలు పేద పిల్లలకు ఎన్నో సేవలు చేస్తున్నారని వారి కష్టాన్ని గుర్తించి వారి డిమాండ్ను పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు
ఈ కార్యక్రమంలో యూనియన్ మండల నాయకులు హేమలత, సత్యప్రియ నాగలక్ష్మి సుష్మ తదితరులు నాయకత్వం వహించారు.

# నర్సీపట్నం ఆర్ టి సి కాంప్లెక్స్ నుండి బస్సు సౌకర్యం కల్పించండి. లేదా జిల్లా కేంద్రమైన పాడేరు నుండి మా గ్రామాలను కలుపుతూ బస్సు సౌకర్యం కల్పించండి.

కొయ్యూరు జనసముద్రం న్యూస్.తేది ఆగస్టు 21:

అల్లూరిజిల్లా, కొయ్యూరు మండలం, డౌనూరు సెగ్మెంట్లోగల గ్రామాలకు 2010-11 సంవత్సరాల వరకు బస్సు సౌకర్యం ఉండేదని,ఆ తరువాత కాలంలో బస్సు సౌకర్యం తొలగించారని,తిరిగి బస్సు సౌకర్యం కల్పించాలని పరిసర గ్రామాల ప్రజలు విన్నవించుకుంటున్నారు.నర్సీపట్నం నుండి జోగంపేట మీదుగా డౌనూరు వరకు బస్సు సౌకర్యం ఉండేదని,ఈమార్గంలోహుక్కుంపేట,పాతమల్లంపేట, భీముడి పట్నం,రామన్నపాలెం, చిట్టెంపాడు, గదబపాలెం,పెదగదబపాలెం,కొత్తూరు,జమ్మవరం, మల్లవరం,ధర్మవరం,మర్రిపాలెంగ్రామాలుఉన్నాయని ,ఆయా గ్రామాల ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించి ఆదుకోవాలని, "స్త్రీ శక్తి"పేరుతో ఉచిత బస్సు సౌకర్యం ఈ గ్రామాలలో గిరిజన మహిళలకు అందించాలాని,అధికారులు స్పందించి మునుపు ఎపిఎస్ఆర్టిసి,నర్సీపట్నం నుండి బస్సు సౌకర్యం ఎలా ఉండేదో అలాగే పునరుద్దరించాలని, లేనియెడల పాడేరు ఆర్టిసి డిపో నుండి మా గ్రామాలనుకలుపుతూబస్సుసౌకర్యంకల్పించాలని, జిల్లా కేంద్రామైన పాడేరు వెళ్ళవలసి వస్తే నర్సీపట్నం మీదుగా మూడు బస్సులు మారి రావలసిన వస్తుందని,మాసమస్యనుగుర్తించికూటమినాయకులు, ప్రజా ప్రతినిధులు మా సమస్యకు పరిస్కారం చూపే విధంగా ప్రయత్నించి, ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నారు.



# లాస్యరెడ్డి పుట్టినరోజు గొప్ప అన్న సంతర్పణం



రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ ఆగస్టు 21:

ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణ మండపం సమీపంలోని ప్రభుత్వ కెనరా బ్యాంక్ ప్రక్కన జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం అనుబంధం పెద్ద ఊరంపాడు పంచాయతీ రాళ్లచెరువు పల్లె గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీ నగరం నందు వెలసీయున్న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమంలో ఓబులవారిపల్లి నివాసులు మరియు వాస్తవ్యులు నారంరెడ్డి స్రవంతి రెడ్డి, నారం రెడ్డి, శివారెడ్డి దంపతుల ముద్దుల కుమార్తె నారంరెడ్డి లాస్య రెడ్డి పుట్టినరోజు సందర్భంగా 21-08-2025
బేస్తవారం మూడు పూటలా ప్రత్యేక అద్భుత అన్నదాన కార్యక్రమం జరిపించి ఎంతోమంది వృద్ధులకు దివ్యాంగులకు బాల బాలికలకు ఆకలి తీర్చరు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం లో చిన్నారి నారం రెడ్డి లాస్య రెడ్డి పుట్టినరోజు వేడుకలు సందర్భంగా అద్భుత అన్నదానం, అన్న సంతర్పణ జరిపించారు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదానఆశ్రమంచైర్మన్పాణ్యం సుబ్రహ్మణ్యంస్వామి ప్రత్యేకంగా పాల్గొన్నారు పాదచారుల సైతం ఆ దారిన పోయే ప్రతి ఒక్కరూ ఆకలి తీర్చుకొనుటకు ప్రత్యేక అవకాశం కలిపించారు జీవనజ్యోతి ఆనంద నిలయం డైరెక్టర్ పాణ్యం లోకేష్ బాబు తెలిపారు.
ఇలాగే సమాజంలో ప్రతి ఒక్కరూ పుట్టినరోజులు పెళ్లిరోజులు మరి ఏ ఇతర శుభకార్యాలకైనా అన్నదానం జరిపించదలచిన వారు ఒక వారం రోజులు ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించి నమోదు చేసుకో వలసినదిగా
జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం వర్కింగ్ మేనేజర్ దట్టమ్ రఘురామయ్య తెలిపారు.
9030068619,7382868619,7893603901, 9703105755,9440883354.

# 23న హైదరాబాదులో జరిగే మహాధర్నా జయప్రదం చేయండి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ ఆగస్టు 21



మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 23న హైదరాబాదులో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయడంలో భాగంగా జిల్లా కేంద్రంలోని బాలికోన్నత పాఠశాలలో సన్నాహక సమావేశము ఏర్పాటు చేశారు.
ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మల్లారెడ్డి, టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కవిత మాట్లాడుతూ చాలాకాలంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో మూడు దశల పోరాట కార్యక్రమాన్ని తీసుకున్నదని అందులో భాగంగా జులై 23 24 తేదీలలో మండల స్థాయిలో తాసిల్దార్లకు మెమోరాండాలు ఇవ్వడం జరిగిందని, ఆగస్టు 5వ తేదీన జిల్లా కేంద్రాలు భారీ ఎత్తున ధర్నా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకుపోవడం బాధాకరమని అన్నారు.ఎన్నికలలో హామీ ఇచ్చినట్లుగా ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పట్ల గత ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తూ ప్రభుత్వ ఏర్పాటయి 19 నెలలు పూర్తికావస్తున్న సమస్యల పరిష్కారంలో ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఉద్దేశపూర్వకంగానే తాత్సారం చేస్తుందని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఉద్యోగ ఉపాధ్యాయులకు ఎన్నో హామీలు ఇచ్చి గెలిచి ప్రభుత్వం ఏర్పడగానే పెండింగ్ డి ఎ లను ప్రకటిస్తామని, ఆరు నెలల్లో పిఆర్సి అమలు ,ఈ కుబేర్ లో పెండింగ్ బిల్లులన్నిటిని క్లియర్ చేయడం, సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయడం లాంటి వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం ఇప్పటివరకు ఏ ఒక్కటి అమలు చేయలేదని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రంలో నూతన జిల్లాలకు డిఈఓ పోస్టులను, ప్రతి రెవెన్యూ డివిజన్కు డిప్యూటీ ఈఓ, నూతన మండలాలకు యంఈఓ పోస్టులను మంజూరు చేయాలని, ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ను రూపొందించి, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయలని, ఉపాధ్యాయుల పెన్షనర్ల, వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలకు 5571 పియస్ హెచ్యం పోస్టులను మంజూరు చేయాలని, 317 జిఓ బాధిత ఉపాధ్యాయులకు స్థానికత ఆధారంగా సొంత జిల్లాలకు తీసుకురావాలని కోరారు.
గురుకుల టైం టేబుల్ సవరించాలని, కెజిబివి, మోడల్ స్కూల్స్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె కాలపు జీతాన్ని వెంటనే చెల్లించాలని, కే జి బి వి, యూ ఆర్ ఎస్, సమగ్ర శిక్ష, కాంట్రాక్టు ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలని, మోడల్ స్కూల్, గురుకుల సిబ్బందికి 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, అన్ని జిల్లాలకు శానిటేషన్ గ్రాంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాదులో నిర్వహించే మహాధర్న కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు షేక్ యాకూబ్, బలాస్టి రమేష్, చుంచు శ్రీశైలం, మైస శ్రీనివాస్ ,బొల్లం శ్రీనివాస్, రాచకొండ ఉపేందర్, హరి నాయక్, రాజశేఖర్, రామలింగారెడ్డి, గుండ్ల విజయ్ కుమార్, సజ్జనము విద్యాసాగర్, వై యాకయ్య, ప్రవీణ్ కుమార్, సంజీవ, కృష్ణమూర్తి, మంజుల, జబర్ లాల్, వీరభద్రం, సోమేశ్వర్, మంగీలాల్, చిందం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పెద్ద చంద్రన్న కోట్ల రూపాయల అవినీతి, అక్రమాస్తులకు పాల్పడుతున్నందుకే సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కేంద్ర కమిటీ నుండి బహిష్కరణ చేస్తున్నాం.

**- సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు,తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ అశోకన్న**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ ఆగస్టు 21

మహబూబాబాద్ జిల్లా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ కార్యదర్శి కామ్రేడ్ చంద్రన్న ప్రతిఘటనా పోరాటం ముసుగు తగిలించుకొని కోట్ల రూపాయల అవినీతి,అక్రమ ఆస్తులకు పాల్పడుతూ పార్టీ నిర్మాణ సూత్రాలను ఉల్లంఘిస్తూ విప్లవేతరపనులకుబహిరంగంగాపాల్పడుతూ, పార్టీలో క్రమశిక్షణకు గురైన వాళ్ళతో స్నేహం చేస్తూ నిజమైన కార్యకర్తలను,నాయకులను దూరం పెడుతూ ప్రతిఘటనా పోరాటంకు చెదపురుగులా తయారైన కామ్రేడ్ చంద్రన్నను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నుండి పార్టీప్రాథమిక సభ్యత్వం నుండి బహిష్కరిస్తున్నాము.

చంద్రన్న సంపాదించిన అక్రమ ఆస్తులను అడిగినందుకు పార్టినుండి గుంటూరు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నాదెండ్ల బ్రహ్మయ్యను ప్రక్కకి పెట్టినాడు.

చంద్రన్న అక్రమ ఆస్తుల వివరాలు ఎక్కడ బయట పెడతాడో అని 2024మార్చి 7 మాట్లాడుదాం అని పిలిచి చంద్రన్న తన అనుచరులతో నాదెండ్ల బ్రహ్మయ్య ను హత్య చేయించాడు.ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో పార్టీకి సంబంధించిన ఆస్తులను చంద్రన్న తన బంధువుల పేరున పెట్టి పార్టీకిసంబంధంలేకుండాఅమ్మకాలుచేసుకుంటున్నాడు.చంద్రన్న చేస్తున్న ప్రైవేట్ వ్యవహారాలను ప్రశ్నించినాయకులను,కార్యకర్తలనురాజకీయంగా, మానసికంగా,ఆర్థికంగా అనేక విధాలుగా హింసించేవాడు.

పేరుకు ప్రతిఘటనా పోరాటాలు చేయాలని నీతులు చెప్పుతాడు,కానీ ఆచరణలో తన విధానాలు



ఉద్యమానికి తీవ్ర నష్టం కలిగించే విధంగా ఉంటాయి.

రెండు తెలుగు రాష్ట్రాలలో మండల, జిల్లా, రాష్ట్ర, కేంద్ర కమిటీ నాయకులు చంద్రన్న అనుసరిస్తున్న పార్టీ నిర్మాణ వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఇతర పార్టీల లోకి వెళ్ళడం జరిగింది. అయినా చంద్రన్న ప్రవర్తనలో మార్పు రాలేదు.

త్యాగాలు ఒకరివి భోగాలు చంద్రన్నవి విలాసవంతమైన జీవితం గడిపేది చంద్రన్నే అనే విషయం పార్టీ శ్రేణులకు, ప్రజలకు తెలుసు. ఒక అగ్ర నాయకుడిగా ఉండి బుల్లెట్ బండి మీద ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో చంద్రన్న తిరిగింది వాస్తవంకాదా?

చంద్రన్న ఎక్కడికి వెళ్ళినా ఏసి ఉండాలి,ఏసీ లేకుండా తను ఉండలేడు, చంద్రన్నకి చిన్న చిన్న జబ్బు వచ్చినా కార్పొరేట్ హాస్పటల్ కి వెళ్లి ఖరీదైన వైద్యం చేయించుకునే వాడు ప్రతి ఘటనా రాజకీయాల కోసం నిలబడి 40సంవత్సరాలు రహస్య జీవితం గడిపిన బచ్చలి రమేష్, వజ్జ రామన్న (సీతన్న), రాజారావు లాంటి వాల్లు అనారోగ్యాలతో సంవత్సరాల పాటు భాదపడి సరైన వైద్యంఅందకచివరకుఅనారోగ్యంతో మరణించారు. వీరు అందరూ చంద్రన్న ని నమ్ముకొని ఉద్యమం లోకి వచ్చారు, ఇలాంటి సీనియర్ నాయకులకు చంద్రన్న సరైన వైద్యం చేయించ లేనందునే వారు మరణించారు.

చంద్రన్ననాయకులను,కార్యకర్తలను తన అవసరాల కోసం వాడుకోవడం తప్ప ఏనాడు కూడా వాళ్ళను పట్టించుకోలేదు.

ఇప్పటికైనా చంద్రన్న అవినీతి ,అక్రమ ఆస్తులు (కోట్ల రూపాయలు) పార్టీకి స్వాధీన పర్చాలని ప్రజల తరపున డిమాండ్ చేస్తున్నాం. కామ్రేడ్ అశోకన్న 40 సంవత్సరాలపాటు రహస్య జీవితం గడిపి అన్ని వర్గాల ప్రజల మనసును గెలిచిన ప్రజా నాయకుడు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా మొక్కవోని ధైర్యంతో ప్రజల మధ్యన ఉంటూ పార్టీ క్రమశిక్షణకు కట్టుబడి ఒక సైనికుడిగా ప్రజలకు అండగాఉన్నారు.కామ్రేడ్అశోకన్న విలాసమంతమైన జీవితం గడుపుతున్నట్లుగా చంద్రన్న కొండంత అబద్ధాలు ఆడారు. కామ్రేడ్ అశోకన్న జీవిత చరిత్ర ఉమ్మడి తెలుగు రాష్ట్రాల పార్టీ శ్రేణులకు, ప్రజలకు తెలుసు.

కామ్రేడ్అశోకన్నను బహిష్కరించి హక్కు చంద్రన్నకు లేదు. తెలంగాణలో పార్టీ శ్రేణులు అంతా అశోకన్న వెనుకాలే ఉన్నారు.

ప్రతిఘటనపోరాటముసుగుతగిలించుకొని చెదపురుగులా తయారు అయిన చంద్రన్నను విప్లవఉద్యమం నుండి వెలివేయాలని విప్లవ శ్రేణులను, ప్రజలను , ప్రజాస్వామిక వాదులను కోరుతున్నాము.

కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి నిర్మించిన ప్రతిఘటన పోరాట పందాను పురోగమింప చేద్దామని పార్టీ శ్రేణులకు, ప్రజలకు పిలుపునిస్తున్నాం.

# జగిత్యాల జిల్లా లో బస్తీ దవాఖాన అంగన్వాడీ కేంద్రం ప్రైమరీ స్కూల్ ప్రారంభోత్సవం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.



( జనసముద్రం న్యూస్ ప్రతినిధి,హుస్నేన్)

అర్బన్ హౌసింగ్ ఇందిరమ్మ కాలనీ.నూకపల్లి.లో బస్తీ దావకాన, అంగన్వాడి కేంద్రం, ప్రైమరీ స్కూల్ లను ప్రారంభోత్సవం చేసి 9 లక్షలతో విధి దీపాల ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ అంగన్వాడి పిల్లలకు బాలామృతం పంపిణీ చేశారు.

# కేంద్ర ప్రభుత్వం పోషన్ ట్రాకర్ యాప్ లో ఎఫ్ ఆర్ ఎస్ విధానాన్ని రద్దు చేయాలని,



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జన సముద్రం న్యూస్ ఆగస్టు 21

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం గంధంపల్లి కొత్తపేట లో రాష్ట్ర ప్రభుత్వం ఓకే ఆన్లైన్ యాప్ ఉండే విధంగా వెంటనే నిర్ణయం చేయాలని కోరుతూ రేపు ఆగస్టు 21న ఆల్ ఇండియా బ్లాక్ డే ను జయప్రదం చేయండి.

అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ అందరూ డిమాండ్స్ బ్యాడ్జి పెట్టుకొని డ్యూటీలు చేయాలి. మోడల్ డిమాండ్స్ బ్యాడ్జి బ్లాక్ అండ్ వైట్ మీకు పంపుతున్నాము.

వేతనాల కటింగ్ సమస్య లేకుండా వీలైన నిరసనలు కూడా చేయాలి.

ఎఫ్ ఆర్ ఎస్ పైన వస్తున్న ఇబ్బందులు అందరూ వీడియోలు మాట్లాడాలి. పత్రిక ప్రకటనలు ఇవ్వాలి. విస్తృతంగా ప్రచారంలో పెట్టాలి.

ఇది కేంద్ర ప్రభుత్వంతో ఉన్న సమస్య కాబట్టి మన ఏ డబ్ల్యు ఆల్ ఇండియా కమిటీ ఎంపీలకు వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయం చేసింది.మన రాష్ట్రంలో అన్ని జిల్లాలు ఎంపీలకు వినతిపత్రం ఈ నెలలో ఇవ్వాలి. పి. జయలక్ష్మ

# తల్లి పేరు మీద ఒక చెట్టు అనే నినాదంతో చెట్టు నాటిన నెహ్రూ యువ కేంద్రం స్నేహ యూత్ అసోసియేషన్ సభ్యులు

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఆగస్టు 21

ఖానాపూర్ నియోజకవర్గం లోని జన్నారం మండలం పొనకల్ పట్టణ కేంద్రం లోని నెహ్రూ యువ కేంద్ర, స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పొనకల్ లో తల్లి పేరు మీద ఒక చెట్టు అనే నినాదం తో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అ యూత్ అధ్యక్షుడు దుమల్ల రమేష్ మాట్లాడుతు పర్యావరణ న్ని కాపాడాలసిన బాధ్యత యూవత్త పైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ పోనకల్ డైరెక్టర్ దుమల్ల సుధాకర్, యూత్ సభ్యులు బచ్చుల కృష్ణ, రాయనర్సు ప్రవీణ్, ఉదయ్, శివ కుమార్ సురేష్, బన్నీ, తదితరులు పాల్గోన్నారు.



# జగిత్యాల జిల్లా లో గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా భద్రత ఏర్పాట్లు పూర్తి చేయాలి ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్.

**- సోషల్ మీడియా పోస్టులపై జిల్లా పోలీసుల ప్రత్యేక నిఘా**
**- వాస్తవాలను తెలుసుకోకుండా పోస్టులను ఫార్వర్డ్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం**
**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్**

( జనసముద్రం న్యూస్ ప్రతినిధి హుస్నేన్)

ఈ నెల 27వ తేదీన ప్రారంభం కానున్న గణేశ్ ఉత్సవాలకు, సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ డిఎస్పీలు, సి.ఐ లతో జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.

సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ..

రాష్ట్రంలో జరుపుకొనే అతి పెద్ద ఉత్సవాల్లో ఒకటైన గణేష్ ఉత్సవాలు ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. గణేష్ విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో, ఎస్.ఐ లు, ఇన్ స్పెక్టర్లు ముందుగానే సమావేశమై ఏర్పాట్లపై సమీక్షించాలన్నారు. గణేష్ వేడుకల్లో ఎక్కడా శాంతిభద్రతల సమస్య రానివ్వవద్దని, ఈ విషయంలో అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. డయల్ 100 కు వచ్చే కాల్స్ ను ప్రత్యేక శ్రద్ధతో పరిగణించాలన్నారు. సీసీటీవీలపై దృష్టి సారించాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

మండపాల్లో, శోభాయాత్ర లో డిజె ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించారు. ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలో వున్న గణేష్ మండపం నిర్వాహకుల కమిటీ వివరాలు





తీసుకోవాలని సూచించారు. ప్రతి గణేష్ మండపం దగ్గర విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేయాలని సూచించారు. వినాయక మండపాల దగ్గర ఎటువంటి సమస్యలు, ఘర్షణలు లేకుండా చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాలు వుంటే బందోబస్తును పెంచాలని సూచించారు. అవసరమైన ప్రదేశాల్లో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేయాలన్నారు. గణేష్ శోభయాత్రలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా నిర్వహించడానికి పటిష్టమైనపోలీసులతోబందోబస్తు,నిమజ్జనోత్సవానికిఅవసరమైన స్విమర్స్, నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుపై సంబంధిత శాఖల సమన్వయంతో నిమజ్జనాన్ని విజయవంతం చేసేందుకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు.

**వాస్తవాలను తెలుసుకోకుండా సోషల్ మీడియా లో పోస్టులను ఫార్వర్డ్ చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం.**

సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే పోస్టులుపెట్టే వారిపై, వాస్తవాలను తెలుసుకోకుండా అట్టి పోస్టులను ఫార్వర్డ్ చేసే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్పీ తెలిపారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిజ నిజాలు తెలుసుకోకుండా ఎట్టి పరిస్థితుల్లో అట్టి మెసేజ్లను ఫార్వర్డ్ చేయకూడదని సోషల్ మీడియా పై జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక దృష్టి సారించడంతో పాటు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సోషల్ మీడియా విభాగం ప్రతి పోస్టు ను నిశితంగా పరిశీలించడం జరుగుతుందని అన్నారు. సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులను వాట్సాప్ మరియు ఫేస్బుక్ ల ద్వారా చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేయడం తో పాటు బైండోవర్ చేయడం జరిగింది అని తెలిపారు.

కావున సామాజిక మాధ్యమాల్లో వచ్చే పోస్టుల పై ఎలాంటి అనుమానాలైనా సందేహాలైన జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని ప్రజా భద్రత ,లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా ప్రజలు శాంతి యుత జీవనం గడిపేల చూడడం జగిత్యాల జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యం అన్నారు.

సమావేశం లో డి ఎస్పీలు రఘు చందర్, రాములు , ఎస్ బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, సి.ఐ లు, అనిల్ కుమార్,సుధాకర్ ,కరుణాకర్ , పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కష్టాన్ని తీర్చాలి



**- మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి వినతి పత్రం**
**- అందజేసిన ఖానాపూర్ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఆగస్టు 21:

ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ మండలంలో ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కరువైందని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఇసుక అనుమతులు ఇప్పించాలని రాష్ట్ర మంత్రి వివేకను ఎమ్మెల్యే కోరారు. గురువారం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి గారిని కలిసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. నియోజకవర్గంలో ఇంద్రవెల్లి ,ఉట్నూర్ ప్రాంతాలలో ఇసుక లభించక ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ లబ్ధిదారులు ఇబ్బందుల పాలవుతున్నారు పేర్కొన్నారు. నిర్మాణ పనులకు ఇసుక లభించక లబ్ధిదారులు నిర్మాణాలు చేపడతాలేరని తెలిపారు.

స్థానికంగా ఇసుక దిబ్బలు(క్వారీలు )లేకపోవడం వల్ల, ప్రజలు సుదూర ప్రాంతాల నుండి ఇసుకను రవాణా చేయవలసి వస్తుంది, ఇసుక ఇతర ప్రాంతాలను తరలించడంతో ఖర్చు పెరుగుతుందనారు. ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక అవసరం ఉందని సహకరించాలని మంత్రి ని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కోరారు.

# పోచమ్మ బోనాల ఉత్సవాలలో పాల్గొన్న రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు.

మహేశ్వరం, ఆగస్టు 21,జనసముద్రం న్యూస్ ప్రతినిధి:

మహేశ్వరం మండల కేంద్రంలోని గడికోట మైసమ్మ, పోచమ్మ బోనాలను గురువారం మహేశ్వరం గ్రామస్తులు, ప్రజలు ఘనంగా అంగరంగ వైభవంగా నిర్వహించారు.గ్రామంలోని పురవీధులగుండా పోతురాజుల విన్యాసాలు,డప్పు దరువులతో పోచమ్మ బోనాలను మహేశ్వరం గ్రామస్తులు, ప్రజలు వైభవంగా నిర్వహించారు.బోనాల ఉత్సవాలలో భాగంగా రాచకొండ సీపీ సుధీర్ బాబు, మహేశ్వరం జోన్ డీసీపీ సునీత రెడ్డి, ఏసీపీ జానకీ రెడ్డి బోనాల ఉత్సవాలలో పాల్గొని బందోబస్తును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం సీఐ వెంకటేశ్వర్లు, మహేశ్వరం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# పదిహేనేళ్ల తర్వాత పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చింది ప్రజా ప్రభుత్వం అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

## పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే



జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా:

భువనగిరి మండలంలోని బండ సోమరం గ్రామంలో మాజీ సర్పంచ్ నానం పద్మ కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలతో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి స్వాగతం పలికారు.

ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాల కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పట్టు వస్త్రాలను పెట్టిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఇందిరమ్మ గృహ ప్రవేశం చేసిన లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా ఇండ్లు లేక అవస్థలు పడుతున్న మాకు రేవంత్ రెడ్డి సర్కారు మా సొంతింటి కలను నెరవేర్చిందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలిపారు. నూతన వాటర్ ఫిల్టర్ఎమ్మెల్యే ప్రారంభించారు. పండు సోమవారం టు కంచనపల్ల సి ఆర్ ఆర్ విధులు 2.10! లక్షలు నిధులతో బీటీ రోడ్డు నుఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ నానం కృష్ణ గౌడ్ , పకీర్ కొండల్ రెడ్డి భాష్యం శివానంద్ చుక్క స్వామి, ఫకీర్ కొండల్ రెడ్డి, జలుగు పవన్ సతీష్, ఎడ్ల వెంకటేష్, సురేందర్ రెడ్డి, వెంకటేష్ , మోహన్ రెడ్డి, శివ కుమార్ ఏడు మేకల మహేష్ , రసాల జంగయ్య ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అతివేగంగా ద్విచక్ర వాహనం నడిపి ఇద్దరు యువకుల మృతి





ఆగస్టు 21 (జనసముద్రంన్యూస్ చింతపల్లి)

మండల పరిధిలోని గోడుకొండ్ల గ్రామం శివారులోని రాజేశ్వరి మెడికల్ షాప్ సమీపంలోని హైవే పై బుధవారం రాత్రి రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గోడుకొండ్ల గ్రామంనికి చెందిన కోడిదూటి నరసింహారావు వయసు 22 సంవత్సరాలు మరియు తన స్నేహితుడు తల్లోజు సందీప్ వయసు 23 సంవత్సరాలుతో కలిసి ఇంటి నుండి జావా మోటార్ సైకిల్ (నంబర్ TS07HD7321) పై బయటకు వెళ్లాడు. బుధవారం అర్ధరాత్రి 00:30 గంటల ప్రాంతంలో, తల్లోజు సందీప్ తన మోటార్ సైకిల్ను అతివేగంగా మరియు అజాగ్రత్తగా నడుపుతూ రాజేశ్వరి మెడికల్ షాప్ సమీపంలోని హైవే డివైడర్ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తల్లోజు సందీప్ మరియు వెనుక కూర్చున్న కోడిదూటి నరసింహారావు ఇద్దరూ తలకు తీవ్ర గాయాలయి అక్కడికక్కడే మృతి చెందారు.

ఈ సంఘటనపై చింతపల్లి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు చింతపల్లి ఎస్సై ఎం.రామ్మూర్తి తెలియజేశారు

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram